


# విజయభాను

45వ వార్షికోత్సవం విజయభాను

విశాఖపట్నం, మంగళవారం 31-05-2022 VIJAYABHANU DAILY * VISAKHAPATNAM సంపుటి : 45 సంచిక : 216 పేజీలు : 08 వెల : 1 రూపాయి

### మీ నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ...

## ముందుకు సాగుతున్నా..

### మూడేళ్ల పాలనపై సీఎం వైఎస్ జగన్



అమరావతి: ఆంధ్రప్రదేశ్‌లో అఖండ మెజార్టీతో విజయం సాధించి.. సంక్షేమ పాలనతో మూడేళ్లు పూర్తి చేసుకున్నారు ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి. ఈ సందర్భంగా.. ఆయన ప్రజానీకాన్ని ఉద్దేశించి ఈ ఉదయం ట్వీట్ చేశారు. మీరు చూపిన ప్రేమ, మీరు అందించిన ఆశీస్సులతో ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టి మూడేళ్లు అవుతోంది. మీరు నాపై పెట్టుకున్న నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ గడిచిన మూడేళ్లలో 95శాతానికి పైగా హామీలను అమలు చేశాం. ఎన్నో మంచి పనులకు శ్రీకారం చుట్టాం.

రాబోయే రోజుల్లో మీకు మరింతగా సేవ చేస్తానని, మీ ప్రేమాభిమానాలు నాపై ఎప్పటికీ ఇలాగే ఉండాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నా. మీకు సేవ చేసే భాగ్యాన్ని నాకు కల్పించినందుకు మరొక్కసారి అందరికీ కృతజ్ఞతలు తెలియజేసుకుంటున్నా అని ట్వీట్ చేశారు ఏపీ సీఎం వైఎస్ జగన్.

### యూపీఎస్సీ సివిల్స్-2021
### తుది ఫలితాలు విడుదల



దిల్లీ: అఖిల భారత సర్వీసుల్లో నియామకాల కోసం యూపీఎస్సీ నిర్వహించిన సివిల్స్ -2021 తుది ఫలితాలు వెల్లడయ్యాయి. 685 మందిని యూపీఎస్సీ ఎంపిక చేసింది. వీరిలో శృతి శర్మకు మొదటి ర్యాంకు, అంకిత అగర్వాల్‌కు రెండో ర్యాంకు, గామిని సింగ్లాకు మూడో ర్యాంకు వచ్చాయి. ఈసారి అఖిల భారత సర్వీసులకు మొత్తం 685 మంది ఎంపిక కాగా.. జనరల్ కోటాలో 244 మంది, ఈడబ్ల్యూఎస్ నుంచి 73, ఓబీసీ 203, ఎస్సీ 105, ఎస్టీ విభాగం నుంచి 60 మంది ఉన్నారు.

పోస్టుల వారీగా చూస్తే ఐఏఎస్‌కు 180, ఐపీఎస్‌కు 200, ఐఎఫ్ఎస్‌కు 37 మంది ఎంపికయ్యారు. ఇక సెంట్రల్ సర్వీసెస్ గ్రూప్ ఏ కేటగిరీకి 242 మంది ఎంపిక కాగా.. మరో 90 మంది గ్రూప్ బీ సర్వీసులకు ఎంపికైనట్లు యూపీఎస్సీ

తరువాయి 7లో..

## ఏపీ వ్యాప్తంగా వైఎస్సార్‌సీపీ సంబరాలు



అమరావతి : నేటితో వైఎస్సార్‌సీపీ ప్రభుత్వ పాలన మూడేళ్లు పూర్తి చేసుకున్న నేపథ్యంలో రాష్ట్ర వ్యాప్తంగా పార్టీ కార్యాలయాల్లో సోమవారం ప్రత్యేకంగా సంబరాలు నిర్వహిస్తున్నారు. రాష్ట్ర వ్యాప్తంగా సేవా కార్యక్రమాల నిర్వహణకు వైఎస్సార్‌సీపీ ఆదేశాలు జారీ చేసింది. తాడేపల్లిలోని పార్టీ కేంద్ర కార్యాలయంలో విజయసాయిరెడ్డి కేక్ కట్ చేశారు. ఈ వేడుకలో నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. సీఎం వైఎస్ జగన్ పరిపాలన మూడేళ్ళ పూర్తి చేసుకున్న సందర్భంగా ఉపముఖ్యమంత్రి తాడేపల్లిగూడెంలో కొట్టు సత్యనారాయణ ఆధ్వర్యంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ శ్రేణుల సంబరాలు స్థానిక పోలీస్ ఐ ల్యాండ్ వద్ద దివంగత నేత వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించి, అనంతరం కేక్ కట్ చేసిన వైఎస్సార్‌సీపీ శ్రేణులు.

పీఎస్ఆర్ నెల్లూరు జిల్లా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి మూడేళ్లైన సందర్భంగా ఉదయగిరిలో సంబరాలు దివంగత నేత వైఎస్సార్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు కేక్ కట్ చేసిన ఎమ్మెల్యే మేకపాటి చంద్రశేఖర్ రెడ్డి నాయకులకు,కార్యకర్తలకు స్వీట్లు పంపిణీ అనంతపురం జిల్లా ముఖ్యమంత్రి వైఎస్ జగన్ పాలనకు మూడేళ్లు పూర్తయిన

తరువాయి 2లో..

## వర్చువల్ విధానంలో ప్రసంగించిన ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ

### - పీఎం కేర్స్ ఫర్ చిల్డ్రన్ స్కీమ్ 2021 ద్వారా కరోనా మహమ్మారి వల్ల తల్లిదండ్రులను
### కోల్పోయిన పిల్లలకు పోస్టాఫీసు నందు అకౌంటు ప్రారంభించిన పాసు పుస్తకాలను
### జిల్లా కలెక్టర్ డా ఎ.మల్లిఖార్జున అందజేత

విశాఖపట్నం (విజయభాను న్యూస్) : కోవిడ్ వల్ల తల్లిదండ్రులను కోల్పోయిన 39మంది పిల్లలకు, పీఎం కేర్ ఫర్ చిల్డ్రన్ 2021 పథకం కింద పోస్టాఫీసు నందు అకౌంటు ప్రారంభించిన పాసు పుస్తకాలను జిల్లా కలెక్టర్ అందజేశారు. సోమవారం ఉదయం జిల్లా కలెక్టర్ కార్యాలయ వీడియో కాన్ఫరెన్స్ లో వర్చువల్ విధానంలో ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ పాల్గొన్నారు. కరోనా మహమ్మారి వల్ల ఎంతో మంది పిల్లలు తమ తల్లిదండ్రులను కోల్పోయి అనాథలుగా మారారు. వారి భవిష్యత్ అభివృద్ధికై కేంద్రప్రభుత్వం పీఎం కేర్స్ ఫర్ చిల్డ్రన్ స్కీమ్ 2021ను ప్రవేశపెట్టింది. మే 29, 2021న ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ఈ స్కీమ్ లాంచ్ చేశారు. పీఎం కేర్స్ ఫర్ చిల్డ్రన్ స్కీమ్







మహిళా, శిశు అభివృద్ధి మంత్రిత్వ శాఖ నిర్వహిస్తోంది. ఈ స్కీమ్ ప్రధాన ఉద్దేశ్యం హెల్త్ ఇన్సూరెన్స్ ద్వారా వారి సంక్షేమానికి పాటుపడటం, విద్యాబోధన ద్వారా సాధికారత కల్పించడం, 23 సంవత్సరాలు వచ్చే నాటికి ఆర్థికంగా స్వావలంబన వచ్చేలా వారిని తీర్చిదిద్దడం తద్వారా వారికి సంక్షేమానికి పాటుపడటం జరుగుతుంది. ఈ పిల్లలకు 18 ఏళ్ల వయసు నుంచి

నెలసరి స్టయిఫండ్ అందించడంతో పాటు 23 ఏళ్ల వయసు వచ్చే సరికి దాదాపు రూ.10 లక్షల మొత్తాన్ని కేంద్ర ప్రభుత్వం అందించడం చేస్తుంది.

ఈ స్కీమ్ కింద అర్హులైన పిల్లలు 2021 మే నుంచి 2022 ఫిబ్రవరి 28 వరకు తమ నమోదు చేసుకునే అవకాశ ఇచ్చింది. స్కీమ్ కోసం ఈ https://pmcaresforchildren.in/లో దరఖాస్తు

## అప్పులు తెచ్చి మీట నొక్కేందుకు సీఎం అవసరం లేదు

### తెదేపా ఏపీ శాఖ అధ్యక్షుడు కింజరాపు అచ్చెన్నాయుడు



విశాఖపట్నం: రివర్స్ టెండరింగ్ పేరుతో సొంత మనుషులను పెట్టుకుని రాష్ట్రంలోని సాగునీటి ప్రాజెక్టులను సీఎం జగన్ సర్వనాశనం చేశారని తెదేపా ఏపీ శాఖ అధ్యక్షుడు కింజరాపు అచ్చెన్నాయుడు విమర్శించారు. 2014 నుంచి 2019 వరకు సన్‌రైజ్ ఆంధ్రప్రదేశ్‌గా ఉండేదని చెప్పారు. వివిధ రాష్ట్రాల నుంచి పారిశ్రామికవేత్తలు

తరువాయి 2లో..




## శ్రీకాకుళం రైల్వే స్టేషన్ లో పాదచారి వంతెన ప్రారంభం

### - ముఖ్య అతిథులుగా పాల్గొన్న
### ఎంపీ రామ్మోహన్ నాయుడు, స్పీకర్ తమ్మినేని సీతారాం



ఆమదాలవలస : ఆమదాలవలస ( విజయభాను న్యూస్): శ్రీకాకుళం రోడ్ రైల్వే స్టేషన్లలో నూతనంగా నిర్మించిన పాదచారి వంతెనను సోమవారం శ్రీకాకుళం పార్లమెంట్ సభ్యులు కింజరాపు రామ్మోహన్ నాయుడు, శాసనసభ స్పీకర్ తమ్మినేని సీతారాం,డి ఆర్ ఏం అనూప్ కుమార్ సత్పాతే ముఖ్య అతిథిదులుగా హాజరై ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో రైల్వే అధికారులు మరియు సంబంధిత అధికారులు పాల్గొన్నారు. అనంతరం డి ఆర్ ఏం అనూప్ కుమార్ సత్పాతే తో కలిసి రైల్వేస్టేషన్లో జరుగుతున్న పలు అభివృద్ధి పనులను ఎంపీ రామ్మోహన్ నాయుడు

తరువాయి 7లో..

# "స్పందన" కార్యక్రమం నిర్వహించిన అదనపు కమిషనర్ ఎ వి రమణి



విశాఖపట్నం (విజయభాను న్యూస్) : సోమవారం జివిఎంసి ప్రధాన కార్యాలయంలో నందు "స్పందన" కార్యక్రమం ఉదయం 11.00 గంటల నుండి మధ్యాహ్నం 01.00 గంట వరకు అదనపు కమిషనర్ అవ్వారి వెంకట రమణి నిర్వహించారు. "స్పందన" కార్యక్రమంలో స్వీకరించిన 51 ఫిర్యాదులు: "స్పందన" కార్యక్రమంలో ప్రజల నుండి నేరుగా స్వీకరించిన ఫిర్యాదులు ఒకటవ జోనుకు 02, రెండవ జోనుకు 06, మూడవ జోనుకు 11, నాలుగవ జోనుకు 10, అయిదవ జోనుకు 13, ఆరవ జోనుకు 04, ఎనిమిదవ జోనుకు 01, మెయిన్ ఆఫీసునకు 04, మొత్తము 51 ఫిర్యాదులు వచ్చాయి. వీటిలో పరిపాలనా విభాగానికి 02, ఉద్యాన విభాగానికి 02, రెవెన్యూ 10, ప్రజారోగ్యానికి 05, టౌన్ ప్లానింగ్ కు 17, ఇంజినీరింగ్‌కు 11, యుసిడి కి 04 ఫిర్యాదులు వచ్చాయి. వాటిని పరిశీలించి ఈ ఫిర్యాదులను 03 రోజులలో పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని అదనపు కమిషనర్ ఆదేశించారు.

ఈ కార్యక్రమంలో అదనపు కమిషనర్ ఎస్.ఎస్. వర్మ, సిఎంఒహెచ్ డాక్టర్ కెఎస్ఎల్జి శాస్త్రి, జె.డి.(అమృత్) విజయ భారతి, ఎ.డి.(హార్టికల్చర్) ఎం. దామోదర రావు, డిఇఒ శ్రీనివాస రావు, సెక్రటరి ఎం.వి.డి. ఫణిరాం, డి.పి.ఒ.లు విజయ లక్ష్మి, చంద్రిక, ఎఫ్.ఎ. ఎ.ఒ. మల్లికాంబ, పర్యవేక్షక ఇంజినీర్లు శివ ప్రసాద్ రాజు, శ్యాంసన్ రాజు, వినయ్ కుమార్, కె.వి.ఎన్. రవి, వేణుగోపాల్, రాజా రావు, గోవింద రావు తదితరులు పాల్గొన్నారు.

# పేదల ప్రభుత్వానికి మూడేళ్లు



మధురవాడ (విజయభాను న్యూస్) : వై ఎస్ జగన్ మోహన్ రెడ్డి ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టి నేటితో మూడేళ్లు పూర్తైన సందర్భంగా మహా విశాఖ జోన్ 2 పరిధిలోని పలు చోట్ల వైసీపీ శ్రేణులు సంబరాలు జరుపుకున్నారు. స్టేడియం వద్దనున్న వైఎస్సార్ విగ్రహానికి పూలమాలతో నివాళులు అర్పించిన అనంతరం కేక్ కట్ చేసి వేడుకలు చేసుకున్నారు. అలాగే చంద్రంపాలెం బాపూజీ కలామందిర్ లో ఉన్న స్థానిక వైసీపీ నేతలు వైఎస్ఆర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వక్తులు మాట్లాడుతూ ఎన్నికల్లో ఇచ్చిన హామీలను 96 శాతం అమలు చేశామని అన్నారు. గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమానికి అన్ని వర్గాల ప్రజల నుంచి విశేష స్పందన వచ్చిందని పలువురు హర్షం వ్యక్తం చేశారు.

కరోనా సంక్షోభం లో కూడా ప్రభుత్వం అనేక సంక్షేమ కార్యక్రమాలను తూచ తప్పకుండా అమలు చేస్తోందని అన్నారు. కార్యక్రమంలో 7వ వార్డు వైసిపి అధ్యక్షులు పోతిన శ్రీనివాసరావు, పిల్లా సూరిబాబు,అల్లాడ లింగేశ్వరరావు, 6వ వార్డు అధ్యక్షుడు బొట్ట అప్పలరాజు, పిల్లా సత్యనారాయణ, పోతిన యాల్లజి,గుంటుబోయిన సంజీవ్ కుమార్ యాదవ్, పోతిన మూర్తి బాబు, పాతిన సూరిబాబు తదితరులు పాల్గొన్నారు.

# స్పందనకి 4 వినతులు



మధురవాడ (విజయభాను న్యూస్) : మహా విశాఖ జోన్2 కార్యాలయం లో సోమవారం నిర్వహించిన స్పందన కార్యక్రమానికి 4 వినతులు అందాయి రెవెన్యూ విభాగానికి 1, టౌన్ ప్లానింగ్ విభాగానికి 3 చొప్పున వినతులను జోనల్ కమిషనర్ బొడ్డేపల్లి రాము కి అందజేశారు. వినతులు పై జెడ్ సి స్పందిస్తూ పరిష్కారం కొరకు సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఈ కర్యక్రమంలో జోన్ టూ ఏసిపి భాస్కర బాబు, డిఈఈ వంశీ, తదితర విభాగాల అధికారులు పాల్గొన్నారు. అనంతరం ప్లాస్టిక్ నిషేధం పై శానిటేషన్ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. వ్యాపార దుకాణాలు, కళ్యాణ మండపలు లో పూర్తి స్థాయిలో అవగాహన కార్యక్రమాలు చేపట్టి జూన్ 6 వ తేదీ లోపు పూర్తి స్థాయిలో ప్లాస్టిక్ నిషేధం అమలు చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో శానిటేషన్ ఇన్సిపెక్టర్లు, సానిటరీ సూపెర్వైసార్లు తదితరులు పాల్గొన్నారు.

# అర్జీలను త్వరితగతిన పరిష్కరించాలి

### జిల్లా కలెక్టర్ డా.ఏ.మల్లికార్జున



విశాఖపట్నం (విజయభాను న్యూస్) : స్పందన కార్యక్రమం ద్వారా ప్రజల నుండి స్వీకరించిన అర్జీలను త్వరితగతిన పరిష్కరించాలని ఎట్టి పరిస్థితుల్లోను రీ ఓపెన్ కాకూడదని జిల్లా కలెక్టర్ డా.ఏ.మల్లికార్జున అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరు కార్యాలయ సమావేశ మందిరంలో స్పందన దరఖాస్తుల పరిష్కారం మరియు పలు విషయాల పై అధికారులతో జిల్లా కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భముగా జిల్లా కలక్టరు డా.ఏ.మల్లికార్జున మాట్లాడుతూ వివిధ ప్రభుత్వ కార్యాలయాలకు స్పందనలో వచ్చిన దరఖాస్తులు వాటి పరిష్కారము , పెండెన్సీ పై ఆరాతీశారు.

ప్రస్తుతానికి బియాండ్ ఎస్ఎల్ఎ అర్జీలు పెండింగ్ లో లేవని అధికారులను అభినందించారు. ఇక మీదట కూడా ఇలానే ఉండేలా చూడాలన్నారు.

ఏ. పీ. సేవ పోర్టల్ ద్వారా సచివాలయంలో వినతులు స్వీకరణలో అలసత్వం వలదన్నారు. ఆర్జీల పరిష్కారంలో ప్రత్యేక దృష్టి పెట్టాలని జీ.వీ. యం.సీ అధికారులకు ఆదేశించారు. సచివాలయ ఉద్యోగుల ప్రొబేషన్ డిక్లరేషన్ ప్రతిపాదనలను సమర్పించుట, పెండెన్సీ విషయమై వివిధ శాఖల లో వివరాలపై అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఇంకా పంపక పోతే వెంటనే, ఈ రోజు లోగా సమర్పించాలని ఆదేశించారు. భూముల మ్యుటేషన్ ప్రక్రియ త్వరితగతిన పూర్తి చేయాలని మండల తహసీల్దారులకు ఆదేశించారు.

తదుపరి జిల్లా కలెక్టర్ స్పందన కార్యక్రమంలో ప్రజల నుండి విజ్ఞప్తులు స్వీకరించారు. సోమవారం స్పందన కార్యక్రమం లో 165 విజ్ఞప్తులు అందాయి. ఈ కార్యక్రమంలో జీ.వి. యం.సి. కమిషనర్ లక్ష్మీ షా, జాయింట్ కలెక్టర్ కె.యస్.విశ్వనాథన్, జిల్లా రెవెన్యూ అధికారి శ్రీనివాస మూర్తి, ,జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# గీతం ఆస్పత్రి ఉచిత నేత్ర పరీక్ష శిబిరం



సాగర్‌నగర్ (విజయభాను న్యూస్) : గీతం ఇనిస్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ అండ్ రీసెర్చి (జిమ్సర్) ఆస్పత్రి ఆధ్వర్యలో సోమవారం స్థానిక ఇసక తోట సమీపంలో ఉచిత నేత్ర వైద్య శిభిరాన్ని నిర్వహించారు. ఈ వైద్య శిభిరంలో దాదాపు 100 మందికి పైగా స్థానిక ప్రజలు పాల్గొని నేత్ర పరీక్షలు చేయించుకున్నారు. జిమ్సర్ వైద్య కళాశాల మరియు ఆస్పత్రి వైద్య నిపుణులు డాక్టర్ ప్రవల్లిక తదితరులు పాల్గొన్నారు.

కంటి వైద్య పరీక్షలతో పాటు నేత్ర సంరక్షణకు తీసుకోవలసిప జాగ్రత్తలు, సూచనలు, సలహాలు అందజేశారు. స్థానికలు ఈ శిభిరానికి సహాయ సహకారాలు అందజేశారు.



మొదటి పేజీ తరువాయి

# ఏపీ వ్యాప్తంగా వైఎస్సార్‌సీపీ సంబరాలు



సందర్భంగా జిల్లా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కేక్ కట్ చేసిన ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి, ఎంపీ తలారి రంగయ్య పాల్గొన్న జెడ్పీ చైర్మన్ బోయగిరిజమ్మ, మేయర్ మహమ్మద్ వాసీం

వైఎస్సార్ జిల్లా వైఎస్సార్ పార్టీ అధికారంలోకి మూడు సంవత్సరాలు పూర్తి అయిన సందర్భంగా ప్రొద్దుటూరు లో సంబరాలు ఎమ్మెల్యే రాచమల్లు శివ ప్రసాద్ రెడ్డి ఆధ్వర్యంలో మైదుకూరు రోడ్డు లో వైఎస్సార్ విగ్రహం కు పులా మాలలు వేసి నివాళులు అర్పించిన నాయకులు..అనంతరం కేకు కట్ చేసి సంబరాలు చేసుకొన్న వైఎస్సార్ పార్టీ అభిమానులు, నాయకులు

# వర్చువల్ విధానంలో ప్రసంగించిన ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ

చేసుకునే అవకాశాన్ని అందించింది. గుర్తించిన ప్రతి లబ్దిదారుకూ 23 ఏళ్ల వయసు వచ్చేంత వరకు ఈ పథకం అమలు కొనసాగుతుంది.

ఈ స్కీమ్ కింద అర్హులైన వారు ఎవరు..?

కరోనా కారణంగా తల్లిదండ్రులను ఇద్దరిని కోల్పోవడం, చట్టబద్ధమైన సంరక్షకులను, దత్తత తల్లిదండ్రులను కోల్పోయిన పిల్లలు, తల్లిదండ్రులు మరణించే నాటికి పిల్లల వయసు 18 ఏళ్లు పూర్తి కాకుండా ఉండాలి. పీఎం కేర్స్ కింద పిల్లలకు లభించే ప్రయోజనాలు..

- 18 ఏళ్లు నిండినప్పటి నుంచి నెలసరి స్టయిఫండ్, 23 ఏళ్లు వచ్చాక రూ. 10 లక్షల ఫండ్
- కరోనా కారణంగా తల్లిదండ్రులను కోల్పోయిన పిల్లలకు ఉచిత విద్య
- ఉన్నత విద్య కోసం ఎడ్యుకేషన్ లోన్, పీఎం కేర్స్ నుంచి రుణాలకు వడ్డీ చెల్లింపు
- ఆయుష్మాన్ భారత్ కింద ఉచితంగా రూ.5 లక్షల హెల్త్ ఇన్సూరెన్స్, ప్రీమియాన్ని కూడా పీఎం కేర్స్ ద్వారానే చెల్లింపు
- ఉచిత భోజన, వసతి ప్రయోజనాలు
- ఆరేళ్ల లోపు పిల్లలకు పౌష్టికాహారం, పాఠశాల విద్యకు ముందస్తు సాయం, వ్యాధి నిరోధక కార్యక్రమాలకు ఆరోగ్య రక్షణకు, ఆరోగ్య పరీక్షలకు సంబంధించి అంగన్వాడీల ద్వారా సపోర్టు
- పదేళ్ల లోపు పిల్లలకు సమీపంలోని పాఠశాలలో ప్రవేశం, ప్రభుత్వ పాఠశాల, ప్రభుత్వ ఎయిడెడ్

పాఠశాల, కేంద్రీయ విద్యాలయాలు, ప్రైవేట్ పాఠశాలలో ప్రవేశానికి వీలు కల్పించడం

- సమగ్ర శిక్షా అభియాన్ పథకం కింద పాఠ్యపుస్తకాలు, యూనిఫాం అందివ్వడం
- ప్రైవేట్ పాఠశాలలో చేరే పిల్లలకు విద్యా హక్కు చట్టంలోని 12(1)(సీ) సెక్షన్ కింద వారికి బోధనా రుసం

చెల్లింపుల నుంచి మినహాయింపులు కల్పించడం.

- 11 నుంచి 18 ఏళ్ల వయసున్న పిల్లలకు తమ కుటుంబీకుల సంరక్షణలో జీవిస్తే.. వారికి ప్రభుత్వ

పాఠశాల, ప్రభుత్వ ఎయిడెడ్ పాఠశాల, కేంద్రీయ విద్యాలయాలు, ప్రైవేట్ పాఠశాలలో ప్రవేశం

కల్పించేందుకు జిల్లా మెజిస్ట్రేట్ చర్యలు తీసుకుంటారు.

- ఉన్నత విద్య కోసం దేశంలోని ప్రొఫెషనల్ కోర్సులు లేదా ఇతర ఉన్నత విద్యా కోర్సులను అందించేందుకు అవసరమైన విద్యా రుణం సాయం అందిస్తుంది ప్రభుత్వం.

ఈ కార్యక్రమంలో విశాఖపట్నం చైల్డ్ వెల్ఫేర్ కమిటీ చైర్మన్ ఎం.ఆర్.ఎల్ రాధా, స్త్రీ శిశు సంక్షేమ అభివృద్ధి, ప్రాజెక్టు డైరెక్టర్, కె ఎ వి ఎల్ పద్మావతి, ఎస్ సి పి సి ఆర్ మెంబర్ జి.సీతారామ, డి సి పి ఓ సత్యనారాయణ, జిల్లా అధికారులు , CWC కమిటీ మెంబర్ లు పాల్గొన్నారు.

# అప్పులు తెచ్చి మీట నొక్కేందుకు సీఎం అవసరం లేదు

వస్తుండటంతో ఏపీ కళకళలాడేదన్నారు. విశాఖపట్నంలోని తెదేపా కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో అచ్చెన్నాయుడు మాట్లాడారు. గతంలో విశాఖకు పారిశ్రామిక వేత్తలు వచ్చేవారని.. ఇప్పుడేమైందని ప్రశ్నించారు. విశాఖ నగరాన్ని విధ్వంసం చేశారని.. ఒక్క ప్రాజెక్టు అయినా ఇక్కడికి వచ్చిందా? అని అచ్చెన్న నిలదీశారు.

**నిత్యావసరాల ధరల్లో తేడా గమనించండి..**

చంద్రబాబు సీఎం పదవి నుంచి దిగేనాటికి.. నేటికి నిత్యావసరాల ధరల్లో తేడాలను ప్రజలు గమనించాలని అచ్చెన్నాయుడు కోరారు. పెట్రోల్, డీజిల్‌పై సెస్ తగ్గించాలని ప్రధాని మోదీ చెప్పినా రాష్ట్రంలో అమలు చేయడం లేదని.. ఏ రాష్ట్రంలో అధిక ధరలు ఉన్నాయో గమనించాలన్నారు. విద్యుత్ ఛార్జీలను విపరీతంగా పెంచారని.. గ్రామాలు, పట్టణాల్లో కోతలు విధిస్తున్నారని ఆరోపించారు. పరిశ్రమలకు పవర్ హాలిడే ఇచ్చిన ప్రభుత్వం ఎక్కడైనా ఉందా? అని ప్రశ్నించారు. అన్నింటిపైనా పన్నులు వేశారని.. ఆఖరికి చెత్తనూ వదల్లేదన్నారు.

**వ్యతిరేకత రావడంతోనే బస్సు యాత్ర**

కక్ష సాధింపు పాలనతో విపక్ష నేతల ఆర్థిక మూలాలను దెబ్బతీశారని.. బయటికొస్తే అక్రమ కేసులు పెట్టారని అచ్చెన్న ఆరోపించారు. 'గడప గడపకు మన ప్రభుత్వం' కార్యక్రమంపై ప్రజల్లో విపరీతంగా వ్యతిరేకత రావడంతోనే వైకాపా మంత్రులు బస్సు యాత్ర చేపట్టారన్నారు. తానే తొలిసారిగా బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీలకు మంత్రి పదవులు ఇచ్చినట్లు జగన్ ఊకదంపుడు ఉపన్యాసాలిస్తున్నారని ఆక్షేపించారు. అప్పులు తెచ్చి మీట నొక్కేందుకు సీఎం అవసరం లేదని.. ఒక మనిషిని పెట్టుకున్నా సరిపోతుందని అచ్చెన్నాయుడు ఎద్దేవా చేశారు.

**ఆ నలుగురికే రాష్ట్రం ధారాదత్తం**

151 మంది ఎమ్మెల్యేలు గెలిస్తే వారిలో 10 మందికి మంత్రి పదవులు ఇచ్చుకుని గొప్పలు చెబుతున్నారని.. తెదేపా 103 సీట్లు గెలిస్తే వారిలో 9 మందికి మంత్రి పదవులు ఇచ్చారని గుర్తు చేశారు. వైకాపా, తెదేపాల్లో ఎవరిది సామాజిక న్యాయమని ప్రశ్నించారు. వైకాపా ప్రభుత్వంలో ఉన్న బీసీ మంత్రులు నోరు లేని మూగజీవులని వ్యాఖ్యానించారు. పేరుకే వారికి మంత్రి పదవులు ఇచ్చి రాష్ట్రాన్ని విజయసాయిరెడ్డి, సజ్జల రామకృష్ణారెడ్డి, వైవీ సుబ్బారెడ్డి, వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డికి ధారాదత్తం చేశారని విమర్శించారు.

## చీఫ్‌వార్డెన్‌గా ఆచార్య విజయమోహన్

**- ఉత్తర్వులు అందజేసి అభినందించిన రెక్టార్ ఆచార్య కె.సమత**



రెక్టార్ ఆచార్య కె.సమత నుంచి ఉత్తర్వులు స్వీకరిస్తున్న విజయ్‌మోహన్

ఏయూ (విజయభాను న్యూస్) :ఆంధ్రవిశ్వవిద్యాలయం ఆర్ట్స్, కామర్స్ కళాశాల చీఫ్‌వార్డెన్‌గా ఏయూ క్రీడా విభాగం సంచాలకులు ఆచార్య ఎన్.విజయ్ మోహన్ నియమితులయ్యారు. సోమవారం ఉదయం ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి సమక్షంలో రెక్టార్ ఆచార్య కె.సమత నుంచి ఉత్తర్వులను స్వీకరించారు. ఈ సందర్భంగా ఆచార్య ఎన్.విజయ్ మోహన్‌ను వర్సిటీ ఆచార్యులు శుభాకాంక్షలు తెలిపారు.

## నేడు శ్రీ సన్యాసమ్మ తల్లి ఒడ్డు పండగ



దేవరాపల్లి, (విజయభాను న్యూస్) : మండల కేంద్రమైన దేవరాపల్లి రెల్లి వీధి ఎదురుగా వరదపురెడ్డి చిన్నం నాయుడు నగర్ లో (మామిడి చెట్టు) దగ్గర వెలసిన శ్రీ సన్యాసమ్మ తల్లి ఒడ్డు పండుగ మహోత్సవం (నేడు) మంగళవారం అత్యంత వైభవంగా నిర్వహిస్తున్నట్లు ఆలయ వ్యవ స్థాపక ధర్మకర్త వరదపురెడ్డి చంద్రరావు తెలిపారు. ఉదయం 6 గంటలనుండి అమ్మవారికి ధూప దీప నైవేద్యము లతో పూజలు నిర్వ హించడం జరుగుతుందన్నారు. సాయంత్రం 4 గంటలకు అమ్మవారికి చిడ తలు భజన లతో అమ్మవారి ఒడ్డు పండుగ మహెూ త్సవం అత్యంత వైభవంగా జరుగు తుంది అన్నారు. అదే రోజు మధ్యాహ్నం మూడు గంటల నుండి మల్లు నాయుడు పాలెం వారిచే శ్రీ రావులమ్మ తల్లి కోలాటం, శ్రీ వీరాంజనేయ కోలాట బృందం దేవరాపల్లి వారిచే ప్రదర్శించబడు తుంద న్నారు.

భక్తులు యావన్మంది విచ్చేసి అమ్మ వారి తీర్థప్రసాదాలు స్వీకరించి ఈ కార్య క్రమాన్ని జయప్రదం చేయాలని కోరారు.

## సుపరిపాలన అందించిన ఘనత ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌కే దక్కుతుంది



ములగాడ (విజయభాను న్యూస్): ఆంధ్రప్రదేశ్ ముఖ్య మంత్రిగా ప్రమాణ స్వీకారం చేసి మూడు సంవత్సరములు దిగ్విజయంగా పూర్తి చేసుకున్న ముఖ్య మంత్రి వైస్ జగన్ మోహన్ రెడ్డి కు శుభాకాంక్షలు తెలియజేస్తూ జీవీఎంసీ 58వ వార్డ్ కార్పొరేటర్ గులిగిందాల లావణ్య చేతులు మీదుగా కేక్ కట్ చేసి స్వీట్స్ పంపిణీ చేశారు. సోమవారం వార్డ్ లో జరిగిన ఈ కార్యక్రమంలో గులిగిందాల లావణ్య మాట్లాడుతూ సుపరిపాలన వైకాపా తోనే సాధ్యం అని అన్నారు.

ఈ కార్యక్రమంలో వార్డ్ అధ్యక్షులు గులిగిందాల కృష్ణ వైకాపా నాయకులు చుక్క వరలక్ష్మి, తోనంగి రమణి, సుబ్బలష్మి, పెద్దాడ రమణ, జగన్నాథం, కన్నబాబు, భూపతి కీర్తి, నానాజీ, కార్యకర్తలు పాల్గొన్నారు.

### ఆంధ్రప్రదేశ్ ను 28 రాష్ట్రాల్లో మొదటి స్థానంలో నిలిచిన ఘనత వైఎస్ జగన్ మోహన్ రెడ్డికే దక్కుతుంది

### 35వవార్డు కార్పొరేటర్ విల్లూరి భాస్కరరావు



విశాఖపట్నం, (విజయభాను న్యూస్): ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రజాసంక్షేమ పాలన మూడు సంవత్సరాలు పూర్తి చేసు కున్న సందర్భంగా జీవీఎంసీ 35 వ వార్డు కార్పొరేటర్ విల్లూరి భాస్కరరావు గాజుల వీధి దగ్గరి దివంగత మహానేత డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాల వేసి భారీ కేక్ కట్ చేసి అభిమానులకు కార్యకర్తలకు పేదలకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా విల్లూరి మాట్లాడుతూ ప్రజా ఆశీర్వాద బలంతో సంక్షేమ పథకాలతో పేదలకు అండగా ఉంది తండ్రికి తగ్గ తనయుడిగా పరిపాలన కొనసాగిస్తున్నారని కొనియాడారు. మ్యాని ఫెస్టోలో ఇచ్చిన హామీలను 95 శాతం అమలు పరిచిన ఘనత వైసీపీ ప్రభుత్వానిదేనని హామీ ఇవ్వ లేనివి కూడా ప్రజా ప్రయోజనకర పథకాలను రూపొందించి పేదలకు అందేలా చేస్తూ పేదలను అక్కున చేర్చుకుని పేద కుటుంబాలకు పెద్ద కొడుకులా,అవ్వా తాతలకు మనవడిగా,అక్కాచెల్లెళ్లకు సోదరు డిలా, పిల్లలకు మేనమామలా అన్ని వర్గాల వారిని తన సంక్షేమ పరిపాలనతో అలరిస్తూ ఆంధ్రప్రదేశ్ ను 28 రాష్ట్రాల్లో మొదటి స్థానంలో నిలిచిన ఘనత వైఎస్ జగన్ మోహన్ రెడ్డికే దక్కుతుందని విల్లూరి ప్రశంసించారు.

# ప్రజా సంక్షేమ పాలనకు మూడేళ్ళు పూర్తి

**పరవాడ ఎంపీపీ పైల వెంకట పద్మలక్ష్మి శ్రీనివాస్**





పరవాడ (విజయభాను న్యూస్) : పరవాడ గ్రామంలోముఖ్యమంత్రి వర్యులు వై.ఎస్ జగన్మోహన్ రెడ్డి సూపరిపాలనకు నేటితో మూడేళ్లు పూర్తి అయిన సందర్భంగా పరవాడ సంతబయలు వద్ద దివంగత మహానేత డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి విగ్రహానికి పరవాడ ఎంపీపీ పైల వెంకట పద్మ లక్ష్మీ శ్రీనివాసరావు, పరవాడ జడ్పీటీసీ పైల సన్యాసిరాజు పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. అనంతరం కేక్ కట్ చేసి సంక్షేమ పాలనకు మూడేళ్లు పూర్తి అయిన ఈ రోజున పండుగలా తమ ఆనందాన్ని నాయకులు తో, కార్యకర్తలు తో పంచుకున్నారు. ఈ సందర్భంగా పరవాడ ఎంపీపీ పైల వెంకట పద్మ లక్ష్మీ శ్రీనివాసరావు మాట్లాడుతూ...

ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డ నేటికీ ముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరించి మూడు సంవత్సరాలు అయిన సందర్భంగా ప్రజాకాంక్ష పాలనకు నేటికి మూడు సంవత్సరాలు అని అన్నారు. ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా తన పాలన అందిస్తూ రాష్ట్రంలో సంక్షేమ పాలన అందిస్తున్నారని ప్రస్తావించారు.ఈ కార్యక్రమంలో పరవాడ సర్పంచ్ సిరిపురపు అప్పలనాయుడు, జిల్లా ప్రధాన కార్యదర్శి చుక్క రాము నాయుడు , మండల పార్టీ అధ్యక్షులు బొద్దపు చిన్నారావు, పెందుర్తి మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ పైల అప్పలనాయుడు, పరవాడ ఉప సర్పంచ్ బండారు రామారావు, కలపాక సర్పంచ్ బోండా కనకరావు, పి. బోనంగి సర్పంచ్ బండారు కల్పన రాజ్ శేఖర్, గొర్లివాన్నిపాలెం ఎంపీటీసీ గొర్లి వరలక్ష్మి ఎరుకు నాయుడు, పిఎసియస్ చైర్మన్ బురద రాజు, పిఎసియస్ డైరెక్టర్ మడక సూరిబాబు, వై.సి.పి నాయకులు బొంది అచ్చిబాబు, వెన్నలపాలెం ఉప సర్పంచ్ వెన్నెల సన్యాసి రావు, పరవాడ మండల వ్యవసాయ సలహా కమిటీ చైర్మన్ కోన రామారావు, వై.సి.పి నాయకులు డెక్క శ్రీనివాసరావు, పైల అప్పారావు,పల్లా గోవింద్, మెడిశెట్టి వెంకట రావు, కలవలపల్లి సత్యనారాయణ, నందవరపు శ్రీను, రాజేష్, శ్రవణ్, బొద్దపు రమణ, హేమ చందరరావు, కన్నూరు నేస్తాలు, తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి వైఎస్ జగన్ సుపరిపాలనకు నేటితో మూడేళ్ళు



గాజువాక (విజయభాను న్యూస్): గడిచిన మూడేళ్ళలోనే ఎన్నికల మేనిఫెస్టోలో చెప్పిన వాటితో సహా చెప్పనివి కూడా అనేక సంక్షేమ కార్యక్రమాలు అమలు చేసి దేశంలోనే ఆదర్శ ముఖ్యమంత్రిగా వైయస్ జగన్ నిలిచారని గాజువాక ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి అన్నారు. సోమవారం శాసన సభ్యులు తిప్పల నాగిరెడ్డి , నియోజకవర్గ ఇంఛార్జ్ తిప్పల దేవన్ రెడ్డి ఆధ్వర్యంలో బీసీ రోడ్డు టీ.ఎన్.ఆర్ ఫంక్షన్ హాల్ నందు ముఖ్య మంత్రి వై ఎస్ జగన్మోహన్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం కార్యక్రమం, అనంతరం కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో 74 వ వార్డు కార్పొరేటర్ తిప్పల వంశి రెడ్డి, పరదేశి, దొడ్డి రమణ, పల్లా చిన్న తల్లి, ధర్మాల శ్రీను,బోగది సన్నీ,కొయ్య భారతి, పూర్ణ శర్మ,రెడ్డి జగన్నాథం,బొడ్డ గోవింద్, అప్పారావు, ప్రభాకర్ రెడ్డి,మంత్రి శంకర్ నారాయణ, రాజనా వెంకట రావు, జి శ్రీనివాస్ రెడ్డి (బుజ్జి), జి.వెంకట రమణ, నక్క వెంకటరమణ, జి మహేష్ రెడ్డి, చిక్కాల సత్యనారాయణ, మంత్రి మంజుల, కటికల కల్పన, ఉమా, రామలక్ష్మి, ఆశ, తదితర ముఖ్య వైసిపి నాయకులు, కార్యకర్తలు మహిళలు, యువకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఉపాధ్యాయులకు శిక్షణ



భీమునిపట్నం(విజయభాను న్యూస్) : తగరపువలస అవంతి ఇంజనీరింగ్ కళాశాలలో కంప్యూటర్ సైన్స్ & ఇంజనీరింగ్ విభాగంలో ఐదు రోజుల పాటు పైతాన్ & అడ్వాన్స్ డ్ టీచింగ్ టెక్నిక్స్ పై ఉపాధ్యాయులకు శిక్షణ సదస్సు ను నిర్వహిస్తున్నట్లు అవంతి కళాశాల ప్రిన్సిపాల్ ఎస్.ఎన్.వి గణేష్ తెలిపారు. ఆంధ్ర ప్రదేశ్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ అకాడమీ & కామన్వెల్త్ ఎడ్యుకేషన్ మీడియా సెంటర్ ఫర్ ఆసియా ఆధ్వర్యంలో ఉపాధ్యాయులకు 5 రోజుల పాటు శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నారు. ఉపాధ్యా యులకు నైపుణ్యాలను, సాంకేతిక రంగంలో విప్లవాత్మక మార్పులు,మెలుకవలు గురించి ఈ శిక్షణ తరగతులులో వివరి స్తారనీ చెప్పారు. ఈ కార్యక్రమంలోఅవంతి విద్యా సంస్థల ప్రధాన కార్యదర్శి ముత్తెంశెట్టి ప్రియాంక,అవంతి కళాశాల మేనేజింగ్ డైరెక్టర్ ఐ. శ్రవణ్ కుమార్,ఐవంతి కళాశాల వైస్ చైర్మన్ శివ నందీష్,కళాశాల డైరెక్టర్ ఎం. చంద్రశేఖర్,కంప్యూటర్ సైన్స్ విభాగాధిపతులు దినేష్ చంద్ర,శ్రీలక్ష్మి, అధ్యాపకులు పాల్గొననున్నట్లు తెలిపారు.

## ఇగ్నోలో ద్వితీయ, తృతీయ సంవత్సరాల ప్రవేశాలు ప్రారంభం

**- జూలై 2022 విద్యా సంవత్సరానికి ప్రారంభమయిన ప్రవేశాలు**

**- డిగ్రీ ద్వితీయ, తృతీయ, పిజి ద్వితీయ సంవత్సరాలకు**

**- ఆన్ లైన్ విధానంలో అడ్మిషన్లు**

**- గడువు తేదీ : జూన్ 30, 2022**

విశాఖపట్నం (విజయభాను న్యూస్) : ఇందిరాగాంధీ జాతీయ సార్వత్రిక విశ్వవిద్యాలయం (ఇగ్నో)లో జూలై 2022 విద్యాసంవత్సరానికి గానూ వివిధ డిగ్రీ, మరియు పీజీ కోర్సులలో ద్వితీయ తృతీయ సంవత్సరాలలో చేరేవారికి ప్రవేశాలు ప్రారంభమయ్యాయి. బిఏ, బిఎస్సీ, బికాం తదితర డిగ్రీ కోర్సులలో ద్వితీయ, తృతీయ సంవత్సరాలలో చేరడానికి, ఎం ఏ కోర్సులలో ద్వితీయ సంవత్సరం చేరగోరేవారికి ఇగ్నో వెబ్ సైట్ ద్వారా ప్రత్యేక పోర్టల్ అందుబాటులోకి వచ్చింది. విద్యార్థులు వారి అర్హతను బట్టి ఆయా సంవత్సరాలకు సంబంధించి ప్రవేశాలు తీసుకొని తమ చదువు కొనసాగించవచ్చు. ఈ ప్రవేశాలు పొందడానికి జూన్ 30వ తారీఖు వరకు గడువు నిర్దేశించారు. ఇగ్నో వెబ్సైట్ లో ఉన్న లింక్ ద్వారా లేదా కింద ఇవ్వబడిన లింక్ ద్వారా అడ్మిషన్లు పొందవచ్చు.

ప్రవేశాలన్నీ ఆన్లైన్ విధానంద్వారా మాత్రమే అందుబాటులో ఉంటాయి. ఫీజులు కూడా ఆన్లైన్ ద్వారానే కట్టాల్సి ఉంటుంది. మరిన్ని వివరాలకోసం ఇగ్నో వెబ్సైట్ చూడవచ్చు లేదా ఇగ్నో ప్రాంతీయ కేంద్రాన్ని ఈమెయిలు ద్వారా సంప్రదించవచ్చు.

## మంత్రి అమర్‌నాధ్ కు ఘన స్వాగతం పలికిన వైసీపీ శ్రేణులు



పరవాడ (విజయభాను న్యూస్) : విశాఖపట్నం విమానాశ్రయం లో దావోస్ లో జరిగిన ప్రపంచ ఆర్థిక సదస్సు పర్య టన ను విజయవంతంగా ముగించుకొని విచ్చేసిన రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్య ఐటీ శాఖ మాత్యులు గుడివాడ అమర్నాధ్ న్ని పెందుర్తి శాసనసభ్యులు అన్నంరెడ్డి అధీప్‌రాజ్, రాష్ట్ర సిఇసి సభ్యులు పైల శ్రీనివాసరావు, పరవాడ జడ్పీటీసీ పైల సన్యాసిరాజు ,జిల్లా ప్రధాన కార్యదర్శి చుక్క రాము నాయుడు పుష్పగుచ్ఛం అందజేసి మర్యాద పూర్వకంగా కలిసి ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో మాజీ అర్ ఇసియస్ చైర్మన్ చల్ల కనకరావు, చీపురుపల్లి సుందరరావు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రశాంతంగా పాలీసెట్ ఎంట్రన్స్ పరీక్ష

భీమునిపట్నం : భీమిలీ పరిధిలో 5 కేంద్రాలలో ఆదివారం జరిగిన పాలీసెట్ కామన్ ఎంట్రన్స్ పరీక్ష ప్రశాంతంగా జరిగిందనీ మహిళా పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపాల్ నాగేశ్వరరావు చెప్పారు. స్థానిక. ఎస్ వివిఎల్ ఎన్ ఎస్ గవర్నమెంట్ డిగ్రీ కళాశాల,సెయింట్ఆన్స్ ఎయిడెడ్ హైస్కూల్,మండలంలోని గొల్లల పాలెం లోని కేడర్ ప్రైమరీ స్కూల్ వింగ్ ,హైస్కూల్ వింగ్, మహిళా పాలిటెక్నిక్ స్కూల్ లలో ఉదయం 11నుంచి మధ్యాహ్నం1 గంట వరకు పరీక్ష నిర్వహించినట్లు తెలిపారు. ఈ పరీక్షకు 652 మంది ధరఖాస్తు చేసుకోగా 632 హాజరయ్యారనీ తెలిపారు. బాలురు 379 మంది,బాలికలు 252మంది పరీక్ష రాసినట్లు తెలిపారు. ఉదయం 10 గంటలకే విద్యార్థులును పరీక్షాకేంద్రాలకు హాజరయ్యారు. అనుమతి ఇస్తారనీ,సెల్ ఫోన్‌లు, ఎలక్ట్రానిక్ ఉపకరణాలను అనుమతించరనీ అన్నారు.

## శాఖా గ్రంథాలయంలో విద్యార్థులుకు కథలు పోటీలు

భీమునిపట్నం : వేసవి విజ్ఞాన శిబిరం లో భాగంగా స్థానిక శాఖా గ్రంథాలయంలో విద్యార్థులుకు ఎం.పి.యు.పి స్కూల్ ఉపాధ్యాయులు పి.సత్య నారాయణ సోమవారం కథలు పోటీలు నిర్వహించారు. మంచి నీతికథలు రాసిన బాల బాలికలను మెచ్చుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నీతికథలు లో నీతిని ప్రతీ ఒక్కరూ గ్రహించాలనీ చెప్పారు. ఈ కార్యక్రమంలో గ్రంధా లయం అధికారి శంకర్రావు పాల్గొన్నారు.

# విజయభాను

## సంపాదకీయం

### సంయమనం అవసరం

కోనసీమ జిల్లాకు రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ పేరు పెట్టడాన్ని వివాదాస్పదం చేయడం తగదు. నిరసన పేరుతో చోటుచేసుకున్న హింసాత్మక సంఘటనలు దిగ్భ్రాంతిని కలిగిస్తున్నాయి. అమలాపురం అగ్నిగుండంగా మారడం వెనుక బలమైన కుట్ర ఉందన్న అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ప్రజలను చీల్చడమే ఆ కుట్రదారుల లక్ష్యం! దీనిని ప్రజలే తిప్పికొట్టాలి. అంబేద్కర్ కోనసీమ జిల్లాలోని ప్రజలు పూర్తి స్థాయిలో సంయమనం పాటించాలి. అటువంటి సంయమనమే కుట్రదారుల కపట వ్యూహాల నుంచి సమాజాన్ని కాపాడుతుంది. పెట్రోలు సీసాలు, ఇనుప రాడ్లు, కర్రలతో నిరసన కారులు చెలరేగిన తీరు చూస్తే ఈ సంఘటనలు యాదృచ్ఛి కంగానో, అప్పటికప్పుడు జరిగినవి గానో అనిపించడం లేదు. కొద్దిరోజులు సోషల్ మీడియాలో పోస్టులు, అక్కడక్కడ ఆందోళనలు చోటు చేసుకుంటూనే ఉన్నాయి. వాటి కొనసాగింపుగానే మంగళవారం నాడు చలో అమలాపురం పిలుపునిచ్చారు. తమ సమస్యల పరిష్కారం కోసం మరో మార్గం లేక ఆందోళన బాట పట్టే వివిధ తరగతుల ప్రజానీకంపైనా, అంగన్‌వాడీలు, మున్సిపల్ వర్కర్లు, ప్రభుత్వ ఉద్యోగులు, ఉపాధ్యాయులపై కూడా పోలీసులు ఎటువంటి నిర్బంధాన్ని అమలు చేస్తారో రాష్ట్ర ప్రజానీకం అనేక సందర్భాల్లో చూశారు. ముందస్తు అరెస్టులు, హౌస్ అరెస్టులు, పోలీస్‌స్టేషన్లలో నిర్బంధించడాలు ఇటీవల కాలంలో సాధారణమయ్యాయి. ప్రజల గొంతు నొక్కడంలో చూపించిన ఈ ఉత్సుకత అమలాపురంలో ఏమైంది? ఎస్‌పిపై రాళ్లు వేసినా, పోలీసులకు గాయాలైనా, సాక్షాత్తు రాష్ట్ర మంత్రి ఇంటిని, ఎంఎల్‌ఎ ఇంటిని సంఘ విద్రోహ శక్తులు తగలబెడుతున్నా పోలీస్ యంత్రాంగం ఎందుకు చేష్టలుడిగిపోయింది? వైఫల్యమా...మరేదన్నా కారణమా? ఇప్పటికైనా ఈ కుట్రను వెలికితీసి, బాధ్యులను ప్రజల ముందు నిలబెట్టి, కఠినంగా శిక్షించాల్సిన బాధ్యత ప్రభుత్వం మీద, పోలీస్ యంత్రాంగం మీద ఉంది.

నిజానికి కోనసీమ జిల్లాకు అంబేద్కర్ పేరు పెట్టడాన్ని బిజెపి మినహా అన్ని రాజకీయ పార్టీలు బలపరిచాయి. కోనసీమ జిల్లాను ఏర్పాటు చేయాలన్న ప్రతిపాదన వచ్చినప్పటి నుండి అంబేద్కర్ పేరును ఆ జిల్లాకు పెట్టాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాయి. కాస్త, ఆలస్యంగానైనా ప్రభుత్వం ఆ దిశలో చర్యలు తీసుకున్నప్పుడు ఆ పార్టీలన్నీ స్వాగతిం చాయి. ఈ మొత్తం ప్రక్రియలో బిజెపి మౌనం దాల్చింది. పునర్విభజన సందర్భంగా అనేక జిల్లాలకు స్వాతంత్ర్య సమరయోధులు, వివిధ రంగాలకు చెందిన ప్రముఖ వ్యక్తుల పేర్లు పెట్టారు. ఆ ప్రాంతాల్లో ఎక్కడా వ్యతిరేకత రాలేదు. వైఎస్‌ఆర్ పేరుకు, ఎన్‌టిఆర్ పేరుకు, ఇతరుల పేర్లకు రాని వ్యతిరేకత అంబేద్కర్ పేరుకు మాత్రమే ఎందుకు వస్తోందో ప్రతి ఒక్కరూ ఆలోచించాల్సిన అంశం. ఇంత బాహాటంగా పెట్రోలు సీసాలతో అరాచకం స్వైరవిహారం చేస్తుంటే దానిని ప్రతిఘటించి నిలవాల్సిన రాజకీయ పార్టీలు చోద్యం చూడ టం, ఆ పేరు అక్కడే ఎందు కంటూ నొక్కులు నొక్కడం, ప్రజాభిప్రాయాన్ని సేకరించా లనడం దారుణం. ఈ వ్యవహారంలో వైసిపి, టిడిపి, జనసేనలు ఆరోపణలు, ప్రత్యారోపణలకు దిగు తున్నాయి. ఈ తరహా రాజకీయ క్రీడ అరాచక శక్తులకు, మనువాదులకు ఊతమియ్య డానికి, మరింతగా బరితెగిం చడానికి ఉపయోగపడుతుంది. ఇది రాష్ట్ర ప్రజలకు, అభివృద్ధికి ఏ మాత్రం క్షేమం కాదు.కోనసీమ జిల్లాకు అంబే ద్కర్ పేరు పెట్టాలన్న తన వైఖరిని సిపిఎం పునరుద్ఘా టించింది. మిగిలిన పార్టీలు కూడా తమ వైఖరి స్పష్టం చేయాలి. మతం పేరుతో దేశంలోని వివిధ ప్రాంతాల్లో చోటుచేసుకుంటున్న హింసాత్మక సంఘటనలను చూస్తూనే ఉన్నాం. మన రాష్ట్రంలోనూ ఆ తరహా ప్రయత్నాలు అక్కడక్కడ చోటుచేసుకుంటూనే ఉన్నాయి. ఆ ఉన్మాద శక్తులకు మతమూ, కులమూ ఒక సాకు మాత్రమే! వారికి కావాల్సింది ప్రజలను చీల్చడం, తమ పబ్బం గడుపుకోవడం! అమలాపురం విధ్వంసకాండలోనూ ఆ శక్తుల ప్రమేయం ఉన్నట్లు వార్తలు వస్తున్నాయి.

వీరి పట్ల ప్రభుత్వ యంత్రాం గంతో పాటు పౌరసమాజమూ మరింత అప్రమత్తంగా ఉండాలి. ఈ విష సంస్కృతిని ప్రారంభంలోనే కూకటి వేళ్లతో సహా పెకిలించివేయాలి. అభ్యు దయ శక్తులు, పురోగమి, ప్రజాస్వామ్యవాదులు ఈ దిశలో కదలాలి. ప్రజలలో చీలిక లను తెచ్చే విచ్ఛిన్న శక్తులను అడ్డుకోవాలి.

# గిరిజనాన్ని తరిమేసే బిజెపి విధానంపై మరో స్వాతంత్ర్య పోరాటానికి ఆదివాసీలు కదలాలి

## జీవో నెం.3 పునరుద్ధరణకై జూన్ 6 నుంచి జాతీయ స్థాయిలో ఉద్యమం

## ఆదివాసీ అధికార రాష్ట్రీయ మంచ్ జాతీయ ఉపాధ్యక్షులు బృందాకరత్, జితిన్ చౌదరి, మిడియం బాబూరావు ఉద్ఘాటన

## విశాఖలో ఆదివాసీ హక్కులకై సెమినార్





విశాఖపట్నం (విజయభాను న్యూస్) : దేశంలో అటవీ ప్రాంతం నుంచి ఆదివాసీలను తరిమేసే విధానాన్ని కేంద్రంలోని బిజేపిలోని నరేంద్రమోడీ ప్రభుత్వం తీసుకుందని గిరిజనుల హక్కుల కోసం మరో స్వాతంత్ర్య పోరాటానికి గిరిజనులు కదిలి రావాలని ఆదివాసీ అధికార రాష్ట్రీయ మంచ్ జాతీయ ఉపాధ్యక్షులు బృందా కారత్ పిలుపునిచ్చారు. విశాఖలో శనివారం సాయంత్రం 7 గంటలకు డాబాగార్డెన్స్‌లోని అల్లూరి సీతారామరాజు విజ్ఞాన కేంద్రంలో "జివో నెం.3 రిజర్వేషన్ - ఆదివాసీల హక్కు" అన్న అంశంపై జరిగిన సెమినార్‌కు ఆమె ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా బృందా మాట్లాడుతూ...దేశంలో 1857 ప్రథమ స్వాతంత్ర్యం బ్రిటిష్ వారికి వ్యతిరేకంగా జరిగిందని ప్రచారం చేశారని, దీనికంటే ముందే 1790లో టికా మంజియా అనే ఆదివాసీ దేశంలోని చైతన్యపరుస్తూ బ్రిటిష్ చట్టాలపై పోరాడి క్రూరంగా ఉరితీయబడ్డాడన్నారు. బ్రిటిష్ కాలంలోనే జమిందారీ నిరంకుశ విధానంపైనా, దక్షిణ, ఉత్తర, మధ్య భారదేశంలో ఆదివాసీలపై వడ్డీవ్యాపారులు సాగించే లూటీపైనా ఆదివాసీల ఉద్యమాలు సాగాయని గిరిజన పోరాటాలను ఆమె వివరించారు. 75ఏళ్ల స్వతంత్ర్య భారతదేశంలో 'ఆజాదీ కా అమృత్ మహోత్సవ్' అంటూ మోడీ ఊదరగొడుతున్నాడని తన కార్పొరేట్ విధానంతో అమృతం కార్పొరేట్లకు, కష్టాలను దేశంలోని గిరిజన, దళితులు, పేద సామాన్యులకు మిగుల్చుతున్నాడన్నారు. ఆత్మనిర్భర్ భారత్ నినాదం కూడా వారికే వర్తిస్తుందని నేషనల్ మానిటైజేషన్ పేరుతో ప్రభుత్వ రంగ సంస్థలను అమ్మేసి, దేశంలో ద్రవ్యోల్బణం పెంచితే ఎవరు నిర్భయంగా జీవించగలరని ఆమె ప్రశ్నించారు. వైజాగ్ స్టీల్‌ప్లాంట్ పోరాటాన్ని గత ఏడాది కూర్మన్నపాలెం శిబిరం వద్ద తాను చూశానని దేశ రక్షణ కోసం విశాఖ ప్రజలు పోరాడడాన్ని ఆమె అభినందించారు.

దేశంలో ప్రభుత్వాలు అమలుచేసే పట్టణీకరణ వల్ల గిరిజనులు వారి ప్రాంతాల నుంచి వెళ్లగొట్టబడుతున్నారని చత్తీష్‌గడ్, రాంచీ, రాజస్థాన్, మధ్యప్రదేశ్, మహారాష్ట్రల్లో ఇదే జరుగుతుందన్నారు. విశాఖలో 28, 29 తేదీల్లో ఆదివాసీ అధికార రాష్ట్రీయ మంచ్ జాతీయ ఎగ్జిక్యూటివ్ కమిటీ సమావేశాల్లో జరుగుతున్న సందర్భంగా ఈ సెమినార్ నిర్వహిస్తున్నట్లు ఆమె తెలిపారు. ఈ సమావేశాల్లో 15 రాష్ట్రాల నుంచి ప్రతినిధులు పాల్గన్నారన్నారు.

దీంట్లో పాల్గన్న మధ్యప్రదేశ్, తెలంగాణ నుంచి ఆదివాసీ నాయకులు చెబుతున్న ప్రకారం ఆదివాసీలను భూముల్లోకి వెళ్లనీయకుండా ప్రభుత్వాలు పెద్ద పెద్ద కందకాలు తవ్వేస్తున్నారని చెప్పడం బాధాకరమన్నారు. ఖాళీ స్థలాలను వదిలేసి గిరిజనులున్న భూములు ఖాళీ చేయించి పర్యావరణం పేరుతో ఇక్కడ మొక్కలు నాటుతున్నారని ఎద్దేవా చేశారు. అంతర్జాతీయ సమావేశాల్లో పాల్గన్న దేశ ప్రధాని మోడీ పర్యావరణాన్ని రక్షిస్తామని చెప్పి అడవుల నుంచి గిరిజనాన్ని వెళ్లగొట్టి ఆ భూములను కార్పొరేట్లకు కట్టబెట్టడం ద్వారా రూ.30వేల కోట్లు కార్పొరేట్ల నుంచి వసూళ్లు చేశాడని బృందా ఆరోపించారు. వేదికపై ఆమె గిరిజన సంఘం ప్రచురించిన భూమి, అడవి, ఉద్యోగాలకు పోరాడుదాం ! గిరిజన సమగ్రాభివృద్ధి, స్వయం పాలనకై ఉద్యమిద్దాం అనే పుస్తకాన్ని ఆవిష్కరించారు..

## సమకవి సమయం

### ఓటు రాజ్యాము

దేవుని సంపద మనుష్యుల్లారా...
దప్పికి కరువు దేశం గాదా?
నడిపిన వారికి దయ వుండాలి?
ఎల్తిగ లేక నడపాలండి.
ఎప్పుడు పోవును పేదరికాలు?
తిప్పలు తోను జనులకు బతుకు
కడిగిన కొలది పేదలు హెచ్చు
తప్పవ యీ బతుకులు ప్రజలకు.
ఓటు రాజ్యము - ధరలకు పెరుగు
ఏమికొందుమా - గుండెకు బెగులు
ఎట్లా... అంటే...?
కాదను కుంటే...?
అట్లా... అయితే..?
పని, పాట్లంతే?
ఐక్య వేదికలు పెడుతున్నా...
చర్చలతోనూ...
కాలయాపనా...
కాలం నడకలు కాలందే...
మాటలు, వరుసలు మాటలవే...
మారేదెప్పుడు మన చోట...
మారేదెప్పుడు పాలన బాట.
జనాలుతో... జగడమాడితే...?
గొప్పకాదురా?
ధరలను బాగ అదుపు చేయరా...
జనాలు మీకు పూజింతురు రా...

...కవితా రచన
మజ్జి శ్యామసుందరరావు

## ఇందిరా నగర్-1 టూ కప్పరాడ వరకు పారిశుధ్యం పై ప్రత్యేక డ్రైవ్

- జాతీయ రహదారి శుభ్రతతో ప్రజా ఆదరణ పొందుతున్న గంకల కవిత అప్పారావు



కంచరపాలెం(విజయభాను న్యూస్): ఇందిరా నగర్-1 టూ కప్పరాడ వరకు పారిశుధ్యం పై గ్రేటర్ విశాఖ మున్సిపల్ కార్పొరేషన్ 48వ వార్డ్ కార్పొరేటర్ గంకల కవిత అప్పారావు సోమవారం నాడు ప్రత్యేక డ్రైవ్ చేపట్టారు.ఈ సందర్భంగా గ్రేటర్ విశాఖ మున్సిపల్ కార్పొరేషన్ 48వ వార్డ్ కార్పొరేటర్ గంకల కవిత అప్పారావు ఆధ్వర్యంలో ఇందిరానగర్-1 టూ కప్పరాడ జాతీయ రహదారి వరకు రోడ్డు కు ఇరువైపులా శ్రమదానం కార్యక్రమం చేపట్టారు.రోడ్డు కు ఇరువైపులా జాతీయ రహదారి పై జాతీయ రహదారి శుభ్రతతో ప్రజా ఆదరణను పొందుతూ ప్రజా సేవలో గంకల కవిత అప్పారావు ఆదరణ పొందుతున్నారని స్థానికులు అన్నారు.ముందుగా ఇందిరానగర్ ఇరువైపులా కాలువలు వద్ద పేరుకుపోయిన చెత్తను,ప్లాస్టిక్ వ్యర్థలను శుభ్రపరిచి బ్లీచింగ్ జల్లి,వార్డులో గల దేవాలయలు వద్ద,పార్కులలో పేరుకుపోయిన గడ్డిని,చెత్తను గ్రామస్తులు,మున్సిపల్ సిబ్బంది సహాయంతో ఏరివేసి సోడియం హైపో క్లోరైడ్ ద్రావణని పిచికారీ చేయించారు.జాతీయ రహదారి కి మధ్యలో గల ఫుట్ పాత్ పై ఉన్న మొక్కలలో చెత్త పేరుకుపోయి,అ సాంఘిక కార్యక్రమాల వల్ల ఏర్పడిన ప్లాస్టిక్ వ్యర్థలను తీసి,క్లీన్ అండ్ గ్రీన్ ప్లా కార్డ్ లను ఏర్పాటు చేసారు.రోడ్డు చుట్టుపక్కల ఉన్న వ్యర్థ చెత్తను తొలగించి,మురుగు కాల్వలు శుభ్రం చేశారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ పరిసరాల పరిశుభ్రతతోనే ప్రజలంతా ఆరోగ్యంగా ఉంటారని అన్నారు.తడి,పొడి చెత్తను వేరు వేరుగా వేయాలని సూచించారు.ప్రతి ఒక్కరూ తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని అన్నారు.ప్రతి ఒక్కరూ తప్పని సరిగా చెట్లను పెంచాలని కోరారు.భూగర్భ జలాలు పెరగాలంటే మొక్కలు తప్పని సరిగా నాటాలన్నారు.తడి,పొడి చెత్తను వేరు చేసి డంపింగ్ యార్డుకు తరలించే విషయమై ప్రజలకు అవగాహన ర్యాలీని నిర్వహించారు.గ్రామాలలో ఎక్కడ పడితే అక్కడ చెత్త వేయరాదని గ్రామాలలో గ్రామసభ నిర్వహించి రోడ్డుకు అడ్డంగా ఇరువైపులా ఉన్న చెట్లను తొలగించి స్వచ్ఛభారత్ ప్రోగ్రామ్ నిర్వహించారు. అభివృద్ధిలో ప్రజల భాగస్వామ్యం పెరుగుతుందన్నారు.ఈ కార్యక్రమంలో ,శానిటేషన్ సిబ్బంది, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# వైసీపీ ఫ్లెక్సిలో ఎన్టీఆర్ ఫొటో పెట్టుకునే అర్హత వైసీపీ నేతలకు లేదు

- దేవుడికి...దొంగల ముఠా నాయకుడికి పోలిక ఏమిటి
- ప్రజలు జగన్ సర్కార్ పై తీవ్ర ఆగ్రహంగా ఉన్నారు.
- రాష్ట్రంలో ముందస్తు ఎన్నికలు వచ్చే అవకాశం ఉంది
- మహానాడుకి 5 లక్షల మంది వచ్చి విజయవంతం చేశారు
- టిడిపి రాష్ట్ర అధ్యక్షుడు కింజరాపు అచ్చెన్నాయుడు



విశాఖపట్నం(విజయభాను న్యూస్): వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులకు పార్టీ తరపున గాని వారికి సంబంధించిన ఫ్లెక్సీలలో దివంగత ముఖ్యమంత్రి ఎన్టీ రామారావు ఫొటోను వాడుకునే అర్హత లేదని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు కింజరాపు అచ్చెన్నాయుడు ఆరోపించారు. సోమవారం విశాఖపట్నం పార్టీ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ టీడీపీ కి వచ్చే ఎన్నికల్లో 160 సీట్లు గ్యారంటీ..పొత్తుల ఎన్నికలు ముందే నిర్ణయం ఉటుంది.మహానాడు పై రాజ్యాంగ బద్ధ పదవిలో ఉన్న తమ్మినేని వ్యాఖ్యలు ఖండిస్తున్నాం. స్పీకర్ పదవిని గౌరవిస్తాను...తమ్మినేనికాదు. బాదుడే బాదుడే అన్న జగన్ ..అధికారంలోకి వచ్చిన తర్వాత వీర బాదుడుబాదుతున్నారు. జగన్ హయాంలో అన్ని ధరలు పెరిగాయి.అన్ని రాష్ట్రాల కంటే..పెట్రోలు ధరలు ఎపిలోనే ఎక్కువ. ఎప్పుడు కరెంట్ ఎప్పుడు వస్తుందో, ఎప్పుడు పోతుందో తెలీయని ఈ పరిస్థితుల్లో ఏ ప్రజలు ఉన్నారని ఆరోపించారు.పవర్ హాలిడే ఇచ్చి రాష్ట్ర పరువును తీశారు..చెత్త పన్ను వేసి ప్రజల నడ్డి విరిచారు.రాష్ట్రంలో అరాచకం పాలన ఉంది..మా ఆర్థిక మూలాల దెబ్బ తీశారు.ఇంటి ఇంటి కి ప్రభుత్వం కార్యక్రమంలో... ప్రజలు నిలదీస్తున్నారు.బస్సు యాత్ర వలన ఉపయోగం లేదు. మంత్రి ధర్మాన ప్రసాద రావుకి తెలివి..ఉందా లేదా?మీట నొక్కి డబ్బులు ఇవ్వడానికి..ముఖ్యమంత్రి, మంత్రులు అవసరం లేదు?.నోరు లేని మూగ జీవులు వైసిపి బీసీ మంత్రులు..మొత్తం పాలన నలుగురు రెడ్లకు పాలనను అప్పజెప్పారు.8 రాజ్యసభ స్థానంలో.. 3 స్థానాల్లో ముద్దాయి కు ఇచ్చారు.

రాష్ట్రంలో బీసీలు లేనట్టుగా తెలంగాణ కు చెందిన కృష్ణయ్య కు రాజ్యసభ సీటు ఇచ్చారు. రైతులకు న్యాయం చేయలేదు...అందుకే ఆత్మహత్య లు పెరిగాయి.జగన్ పాలనలో మహిళ లకు రక్షణ లేదు.వైద్య రంగం పడకేసింది. విద్యా వ్యవస్థ ను నాశనంచేశారు

నాడు,నేడు పేరుతో 5 వేల కోట్లు దిగ మింగారు.30 లక్షలు ఇల్లు కడతానని చెప్పి...3 ఇల్లు కూడా కట్టలేదు. మద్యపాన నిషేధం చెప్పి...జగన్ ప్రజలను మోసం చేశారు..ఎక్కడా లేని బాండ్స్ ఏపీలో ఉన్నాయి. రాష్ట్రంలో అఘాత్యాలు జరుగుతుంటే..సంబరాలు జరుపుకోవడం ఏమిటి?.అదాని కలవడానికి దావోస్ కి ఎందుకు? డిల్లీ కి వెళ్తే కలవరా?.జాబ్ క్యాలెండర్ ఎది?చంద్రబాబు హయాంలో ఐటి ఉద్యోగాలు ఇస్తే..జగన్ హయాంలోవాలంటీర్ ఉద్యోగులు ఇచ్చారు.టిడిపి, ప్రతిపక్షాలు ఆందోళనలు చేస్తే..ఎమ్మెల్సీ అంతబాబును అరెస్ట్ చేశారు. దీన్ని డైవర్ట్ చేయడానికి కోనసీమలో చిచ్చు రేపారు.ఇది జగన్ సర్కార్ చేసిన స్పాన్సర్డ్ కార్యక్రమం.వైఎస్ కుటుంబం లబ్ది పొందాలనుకుంటే...విధ్వంసాలు సృష్టిస్తారు. కడపలో సిబిఐ అధికారులను.. వైసీపీ నేతలుభయపెడుతున్నారు, ఈ సమావేశంలో విశాఖ పార్లమెంట్ అధ్యక్షులు పళ్ళ శ్రీనివాసరావు, అనకాపల్లి పార్లమెంటు అధ్యక్షులు బుద్ధ నాగ జగదీశ్వర రావు, శాసనమండలి సభ్యులు దువ్వారపు రామారావు, నియోజవర్గ ఇన్చార్జి లు కోరాడ రాజబాబు, ప్రగాఢ నాగేశ్వరరావు, బత్తుల తాతయ్య బాబు, పార్లమెంటు ప్రధాన కార్యదర్శి పాశర్ల ప్రసాద్, రాష్ట్ర పార్టీ నాయకులు బండారు అప్పలనాయుడు,విఎస్ఎన్ మూర్తి యాదవ్, గంట నూకరాజు,లోడగల కృష్ణ, బొండ జగన్,పుచ్చా విజయ్ కుమార్, అరేటి మహేష్, కార్పొరేటరు గొలగాని వీరారావు బుజ్జి, మహిళ అధ్యక్షులు సర్వసిద్ధి అనంతలక్ష్మి, తమ్మినేని మోహన్, తమ్మిన విజయ్ కుమార్, మొల్లి పెంటి రాజు, గణగళ్ళ సత్య, ఎస్ రత్నకాంత్, పి. జయ రాజ్ జాన్ తదితరులు పాల్గొన్నారు,

# వైయస్.జగన్ మోహన్ రెడ్డి పాలనకు మూడేళ్లు

## - దేవరాపల్లిలో సంబరాలు జరుపుకున్న వైసీపీ శ్రేణులు



దేవరాపల్లి (విజయభాను న్యూస్) : వైసీపీ ప్రభుత్వానికి మూడేళ్లు పూర్తయిన సందర్భంగా మండల వైసీపీ శ్రేణులు సంబరాలు జరుపుకున్నారు. స్థానిక రైవాడ అతిథి గృహం వద్ద సోమవారం జరిగిన ఈ సంబరాలకు వైసీపీ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు భారీగా తరలి రావడంతో ఈ ప్రాంతం కోలాహలంగా మారింది.

ముందుగా దివంగత నేత మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. తర్వాత మూడేళ్ల పాలన పూర్తి చేసుకున్న ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేసి, కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా పార్టీ శ్రేణులను ఉద్దేశించి మండల వైసీపీ అధ్యక్షుడు బూరె బాబు రావు మాట్లాడారు. మూడేళ్లలో ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి హాయంలో సువర్ణ పరిపాలన అందించారన్నారు. కులమతాలకు రాజకీయాల కతీతంగా ప్రజా సంక్షేమ పథకాలు అందరికీ అందించా రన్నారు. నవరత్నాల ద్వారా ఇచ్చిన హామీలను పూర్తిగా నెరవేర్చిన ఘనత సీఎం జగన్మోహన్ రెడ్డికే దక్కుతుందన్నారు. 2024 ఎన్నికల్లో తిరిగి ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్మోహన్ రెడ్డిని గెలిపించుకోవడానికి పార్టీ కార్యకర్తలు కృషి చేయాలన్నారు. ఉప ముఖ్యమంత్రి, పంచాయతీరాజ్ గ్రామీ ణాభివృద్ధి శాఖ మంత్రి వర్యులు బూడి ముత్యాలనాయుడు నాయకత్వంలో పార్టీ బలోపేతానికి కృషి చేస్తామన్నారు. అనంతరం పి హెచ్ సి లో రోగులను పరామర్శించి పండ్లు, రొట్టెలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ కిలపర్తి రాజేశ్వరి భాస్కరరావు, జడ్పీటీసీ కర్రీ సత్యం, వెలమ, గవర, శెట్టిబలిజ కార్పొరేషన్ డైరెక్టర్లు వరదరెడ్డి సింహాచలం నాయుడు, దాడి జగన్, సిమ్మ అప్పన్న, సర్పంచ్ సబ్బవరపు పెంటమ్మ మాలిబాబు, వరదరెడ్డి లలితా నాయుడు, గండిపడాల అప్పలరాజు, మొల్లి కృష్ణ మూర్తి, మండలంలోని పలు గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, పిఎసిఎస్ అధ్యక్షులు, డైరెక్టర్లు తదితరులు పాల్గొన్నారు.

# వనదుర్గమ్మవారి ఆలయంలో ఘనంగా ప్రత్యంగిరా హోమం



అన్నవరం (విజయభాను న్యూస్) : కాకినాడ జిల్లా ప్రముఖ పుణ్యక్షేత్రము అన్నవరం శ్రీ వీరవేంకట సత్యనారాయణ స్వామి వారి సన్నిధిలో అమావాస్య పర్వదినం సందర్భంగా క్షేత్ర రక్షకురాలైన వనదుర్గమ్మవారి ఆలయంలో సోమవారం ఘనంగా ప్రత్యంగిరా హోమం నిర్వహించారు. దుష్ట శక్తులను రక్షించేది, శత్రువుల భాధల నుండి రక్షణ కొరకు సకల కార్యముల యందు విజయం చేకూర్చడానికి నిర్వహించే ప్రత్యంగిరా దేవతా హోమాన్ని లోక శ్రేయస్సు కొరకు,సర్వజనహితం కొరకు దేవస్థానం వారు ఘనంగా ప్రత్యంగిరా హోమం నిర్వహించారు. ముందుగా విఘ్నేశ్వరుని పూజ చేసి ప్రత్యంగిరా దేవతా వేద మంత్రాలను పారాయణము చేస్తూ హోమాన్ని చేసారు.అనంతరం వేద మంత్రోఛ్చారణలు, మంగళ వాయిద్యాలు నడుమ సుగంధ భరిత ద్రవ్యాలను షోడశోపచార పూజలు చేసి మహా పూర్ణహుతి సమర్పించారు.పూజా కార్యక్రమాలను అర్చకులు చల్లపల్లి.ప్రసాద్ శర్మ, కూచిభట్ల.ప్రసాద్, చిట్టెం.వాసు, చిట్టెం.నగేష్ మరియు వేద పండితులు,వైదిక బృందం ఆద్వర్యంలో నిర్వహించారు.ఈ కార్యక్రమంలో దేవస్థానం ఏసి రమేష్ బాబు మరియు దేవస్థానం అధికారులు, సిబ్బంది, భక్తులు, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

# జూన్ 4 నుంచి దేవరాపల్లిలో క్రికెట్ పోటీలు



దేవరాపల్లి, (విజయభాను న్యూస్) : మండల కేంద్రం దేవరాపల్లిలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల మైదానంలో వచ్చే నెల 4 నుంచి సమ్మర్ క్రికెట్ టోర్నమెంట్ ( డిప్యూటీ సీఎం కప్ - 2022 )నిర్వహిస్తున్నట్లు దేవరాపల్లి గ్రామం క్రికెట్ యూత్ తెలిపింది. ఈ సందర్భంగా స్థానిక రైవాడ అతిథి గృహం వద్ద సోమవారం వైసీపీ ప్రజా ప్రతినిధులు, నాయకులు క్రికెట్ టోర్నమెంట్ పోస్టర్ ను ఆవిష్కరించారు. ఉప ముఖ్యమంత్రి, రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రివర్యులు బూడి ముత్యాలనాయుడు ఆశీస్సులతో, ఎంపీపీ కిలపర్తి రాజేశ్వరి భాస్కరరావు ఆధ్వర్యంలో ఈ పోటీలు జరుగుతాయన్నారు. ఈ పోటీల్లో గెలుపొందిన విజేతలకు మొదటి బహుమతి 30,000, రెండవ బహుమతి 20,000, మూడవ బహుమతి పది వేలు, నాల్గవ బహుమతి 5000 చొప్పున డిప్యూటీ సీఎం ద్వారా అందజేస్తామన్నారు. ఈ కార్యక్రమాన్ని జూన్ 4న మంత్రి బూడి ముత్యాలనాయుడు ప్రారంభిస్తారన్నారు. ఈ పోటీల్లో పాల్గొనే క్రికెట్ జట్లు రిజిస్ట్రేషన్ ఫీజు 500 రూపాయలు చెల్లించాలన్నారు. ఈ పోటీలో పాల్గొనే వారు టోర్నమెంట్ ఆర్గనైజర్లు సిహెచ్ సతీష్ - 9966335209, వి.వ్యాస్ - 8978471505, ఎల్.అరుణ్ కుమార్ - 8142129253, ఎన్. సతీష్ - 7288861804, కే.రామ్ - 9052001148 ఫోన్ నెంబర్లకు సంప్రదించాలని కోరారు.

భారీ స్థాయిలో నిర్వహించే సమ్మర్ క్రికెట్ టోర్నమెంట్ కు స్థానిక ప్రజాప్రతినిధులు, పెద్దలు, యువకులు సహాయ సహకారాలు అందించాలని క్రికెట్ యూత్ సభ్యులు విజ్ఞప్తి చేశారు.

# విశాఖ వాకర్స్ ఇంటర్నేషనల్ పబ్లిక్ రిలేషన్ ఆఫీసర్ కమల్ బైడ్ సాహసయాత్ర

విశాఖపట్నం (విజయభాను న్యూస్) : కమల్ బైడ్ వయస్సు 76 మరియు ఈరోజు ఉత్తరాఖండ్‌లోని కనాటల్‌లో సముద్ర మట్టానికి 8500 అడుగుల ఎత్తులో ఉన్న రిషికేశ్-ముస్సోరీ రహదారిలో రాత్రి ఉష్ణోగ్రతలు 6-10 సి ఉన్నందున నేను కుటుంబ సభ్యులతో కలిసి హైకింగ్‌కి వెళ్లాను. ఇది 8 కి.మీ కంటే ఎక్కువ. నా జీవితంలో అత్యంత ప్రమాదకరమైన ట్రెక్కింగ్. అక్కడ చాలా కష్టతరమైన ఘాట్‌లు నిటారుగా వున్నాయి. ఒక్కోచోట ఎత్తు, లోతుగా ఎక్కడానికి ఉన్నాయి. కానీ నేను వాకర్‌ని కాబట్టి నేను దృఢంగా ఉన్నాను. దయచేసి ఎటువంటి అనారోగ్యాన్ని పట్టించుకోకండి. మీరు దృఢంగా బలంగా మరియు మీ మనస్సును తాజాగా ఉంచండి. మా బృందం లో కనీసం 50-60 లేదా అంతకంటే ఎక్కువ వయస్సు గలవారము. మన శరీరంలో ఖచ్చితంగా అనారోగ్యాలు ఉన్నాయి. ఎందుకంటే మనం దేవుడు కాదు మరియు మన చేతుల్లో మాయాజాలం లేదు.

అయితే, మనకు దృఢత్వం ఉంటే, మనం ఎలాంటి వ్యాధితోనైనా పోరాడగలం. నడక మరియు యోగా కూడా మన జీవితంలో చాలా అవసరం. అయితే, అనారోగ్యాల గురించి చింతించకండి హ్యాపీ గా ఉండండి.

# వైసీపి మూడేళ్ళ పాలనపై జయహో జగనన్న అంటున్న ప్రజలు

## మాజీ డీసీసీబీ చైర్మన్ యు.సుకుమార్ వర్మ (తేజ)



అచ్యుతాపురం (విజయభాను న్యూస్ ) : వైసీపి మూడేళ్ళ పాలనపై ప్రజలు జయహో జగనన్న అంటున్నారని యలమంచిలి ఎమ్మెల్యే యు వి రమణమూర్తిరాజు తనయుడు మాజీ డీసీసీబీ చైర్మన్ యు సుకుమార్ వర్మ (తేజ) అన్నారు.

సీఎం జగన్ మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి బాధ్యతలు చేపట్టి మూడేళ్లు పూర్తయినా సందర్భంగా సోమవారం అచ్యుతాపురం నాలుగు రోడ్ల కూడలిలో ఉన్న వై యస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాల వేసి వేడుకలు నిర్వహించారు . అనంతరం స్థానిక పార్టీ కార్యాలయంలో కేక్ కట్ చేసి అందరికి పంపిణి చేశారు . ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ లాలం రాంబాబు , ఎంపీపీ కోనా సంధ్య బుజ్జి, మండల పార్టీ అధ్యక్షులు దేశంశెట్టి శంకరరావు, కో ఆప్సన్ జడ్పీటీసీ నర్మాల కుమార్, సర్పంచ్ కూండ్రపు విమలానాయుడు, ఎంపిటీసీలు ద్వారపురెడ్డి వెంకటలక్ష్మి బాబ్జి, శనివాడ జువ్వలనాయుడు, నగిరెడ్డి నాగేశ్వరరావు, వైసిపి నాయకులు తోట వెంకటేష్ , గంగూలీ తదితరులు ఉన్నారు.

# సమస్యలవలయం లో తడక గ్రామం

## - పట్టించు కోని ప్రజాప్రతినిధులు.. - ఉన్నత ప్రభుత్వ అధికారులు



అల్లూరి సీతారామరాజు జిల్లా అరకులోయ (విజయ భానున్యూస్) : మండలంలోని గన్నెల పంచాయితీ. తడక గ్రామంలోగత రెండూ నెలలుగా త్రాగునిటీ తీవ్రత వల్ల గ్రామంలో గల 300. లకు పైగా జనాభా నివసిస్తున్న ఈ గ్రామంలో ఎండా కాలం లో త్రాగునిటీ తీవ్రంగాఉండటం వల్ల అధికారులకు వినవించిన పటించుకోవడం లేదని గ్రామం లోగల. మహిళలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

అలాగే గ్రామంలో బాధ్యతగల వార్డ్ నెంబర్లు మంచినీటి తీవ్రత తెలిసి కూడా గ్రామములో పడుతున్న టువంటి ఇబ్బందులను చూస్తూ ఊరుకోవడం సరి కాదని మహిళలు వాపోయారు. సంబంధిత అధికారులకు సచివాలయ సిబ్బందికి విన్నవించిన సమస్య పరిష్కార దిశలో రాకపోవడం దుర్మార్గం అని అంటున్నారు కిలోమీటర్ల దూరం నుంచి పక్క గ్రామాల్లో నుంచి త్రాగు నీటిని తీసుకురావడం బాధాకరమన్నారు ఇప్పటికైనా గ్రామంలో గల వార్డ్ నెంబర్లు నిద్రమత్తు విడిచి తాగునీటి సమస్యను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకువెళ్లి గ్రామంలో మంచినీటి సౌకర్యం అందేలా చర్యలు తీసుకోవాలని మహిళలు గ్రామస్తులు ఆవేదన వ్యక్తపరిచారు.

# ఘనంగా నేరేళ్ళమ్మ అమ్మవారి జాతర మహోత్సవం



అన్నవరం (విజయభాను న్యూస్) : కాకినాడ జిల్లా ప్రముఖ పుణ్యక్షేత్రము అన్నవరం గ్రామంలో గ్రామ దేవతగా వెలసిన శ్రీశ్రీశ్రీ నేరేళ్ళమ్మ అమ్మవారి జాతర మహోత్సవం వైశాఖ బహుళ అమావాస్య ను పురస్కరించుకుని నేరేళ్ళమ్మ వారి జాతర మహోత్సవం విద్యుత్ దీపాలరంకరణతో దేవస్థానం వారి ఆధ్వర్యంలో అత్యంత వైభవంగా జరిగింది.అమ్మవారి జాతర మహోత్సవాలు దృష్ట్యా ఆలయ అర్చకులు అమ్మవారిని నూతన పట్టు వస్త్రములతో అలంకరించి, అమ్మవారిని వివిధ రకములైన సుగంధ భరిత పుష్పములతో అలంకరించి ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఉదయం నుండి అమ్మవారికి సారె, చీర,చనివిడి,వడపప్పు వంటి నైవేద్యములు సమర్పించుట కొరకు భక్తులు, గ్రామస్థులు, దేవస్థానం అధికారులు,సిబ్బంది అధిక సంఖ్యలో తరలి వచ్చి తమ కానుకలను సమర్పించి,అమ్మవారిని దర్శించి తీర్ధ,ప్రసాదములు స్వీకరించారు.అదేవిధంగా దేవస్థానం ఆలయ ఉత్సవ కమిటీ ఆద్వర్యంలో భక్తుల సౌకర్యార్ధం ఎటువంటి ఇబ్బందులు కలుగకుండా ప్రత్యేక ఏర్పాటు చేసారు.రాత్రి 7 గంటల నుండి గ్రామోత్సవంలో భాగంగా వివిధ దేవతామూర్తుల వేషధారణలు,నేల వేషములు మరియు వివిధ సాంస్కృతిక కార్యక్రమాల నడుమ శ్రీశ్రీశ్రీ నేరేళ్ళమ్మ అమ్మవారి జాతర మహోత్సవం అంగరంగ వైభవంగా జరిగింది.

# అల్ ఇండియా సివిల్స్ లో 24 వ రాంక్ సాధించిన విశాఖ విద్యార్థిని పూసపాటి సాహిత్య



విశాఖపట్నం (విజయభాను న్యూస్) : అల్ ఇండియా సివిల్స్ లో 24 వ రాంక్ సాధించిన విశాఖపట్నం ఎండాడ చెందిన విద్యార్థిని పూసపాటి సాహిత్య. సాహిత్య విశాఖపట్నం లో ఇంటర్మీడియట్ , భీమవరం లో బి. ఫార్మసీ మరియు ఫార్మసీ విద్య ను (ఎం.ఎస్.) అమెరికా లో విద్యనభ్యసించారు. అనంతరం సాహిత్య అఖిల భారత సర్వీసెస్ (సివిల్స్ ) లో 24 వ రాంక్ సాధించినందుకు తండ్రి జగదీష్ వర్మ , తల్లి పద్మజ, యూ ఎస్ ఏ లో నివసిస్తున్న రాంకుమార్, రమణి, స్నేహితులు పలువురు అభినందనలు తెలిపారు.

# ఎమ్మెల్యే అధీప్ ను కలిసిన జిల్లా సర్పంచ్ ల సంఘం అధ్యక్షులు చింతకాయల



పరవాడ (విజయభాను న్యూస్) : పెందుర్తి మండలం రాంపురం లో పెందుర్తి ఎమ్మెల్యే అన్నంరెడ్డి ఆదీప్ రాజ్ ని సోమవారం ప్రభుత్వం నుండి సర్పంచ్ లకు రావలసిన నిధులు ,గ్రామ పంచాయతీ అభివృద్ధి కి సహకరించాలని ,కోరుతూ అనకాపల్లి జీల్లా సర్పంచ్ ల సంఘం అధ్యక్షులు ,పరవాడ మండలం ముత్యాలమ్మపాలెం గ్రామ పంచాయతీ సర్పంచ్ డా''చింతకాయల సూజాత ముత్యాలు దంపతులు మర్యాదపూర్వకంగా కలిసారు , ఎమ్మెల్యే ని కలిసిన వారిలో పినగాడి సర్పంచ్ , వైయస్సార్ సీపీ రాష్ట్ర కార్యదర్శి బైయల పూడి భగవాన్ జయరామ్ మరియు తిక్కవానిపాలెం సర్పంచ్ చేపల మసేను,మండల కో ఆప్షన్ సభ్యులు ,మైలపల్లి అప్పన్న, మాజీ ఎంపీటీసి, చింతకాయల అమ్మోరు ,మాజీ కోపరేటివ్ బ్యాంకు డైరెక్టర్ ,సూరాడ ముత్యాలరావు , దూడ నూకాలు ,తదుపరి నాయకులు పాల్గొన్నారు.

# జూన్ 5 నుంచి విశాఖలో 75 మైక్రాన్ల కంటే తక్కువ ప్లాస్టిక్ నిషేధం

## జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎ.మల్లికార్జున




విశాఖపట్నం(విజయభాను న్యూస్) : ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా జూన్ 5 నుంచి విశాఖలో 75 మైక్రాన్లకంటే తక్కువ ప్లాస్టిక్ నిషేధిస్తున్నట్లు జిల్లా కలక్టర్ డా.ఎ.మల్లిఖార్జున తెలిపారు. సోమవారం జిల్లా కలక్టర్కార్యాలయ సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో జి.వి.యం.సి కమిషనర్లక్షీశ తో కలసి పాల్గోన్నారు. ఈ సందర్భంగా కలక్టర్ మాట్లాడుతూ పర్యావరణ దినోత్సవం సందర్భంగా75 మైక్రాన్ల కంటే తక్కువ ఉన్న ప్లాస్టిక్ వాడకంపై నిషేదం జూన్ 5 నుంచి విశాఖలో అమలు చేస్తున్నట్లుతెలిపారు. రైతు బజారులు, పర్యాటక ప్రదేశాలు, దేవాలయాలు, సూపర్ బజారులు, తదితర ప్రదేశాలలోప్రజలకు దీనిపై అవగాహన కల్పిస్తున్నామన్నారు. ప్రజలు, ఉద్యోగులు, స్వచ్ఛంద సంస్థలు, వ్యాపారస్థులుసహకరించాలన్నారు. వస్త్ర, నార మరియు కాగితపు సంచుల వాడకంపై అవగాహన కల్పించాలన్నారు.ఆర్కే బీచ్ లో ఏకో బజార్లు కూడా ఏర్పాటు చేస్తున్నామన్నారు. క్లాత్ ఫ్లెక్సీ ల వినియోగంపై ప్రజల్లో చైతన్యంతీసుకురావడం జరుగుతోందని కలక్టర్ తెలిపారు. జూన్ అయిదు నుంచి రెండు వారాల తరువాత 75మైక్రాన్ల కంటే తక్కువ ప్లాస్టిక్ వినియోగించే వారికి జరిమానా విధిస్తామని తెలిపారు. సాగరతీర స్వచ్ఛత కార్యక్రమం స్ఫూర్తితో పర్యవరణ దినోత్సవం నుండి 75 మైక్రాన్ల కంటే తక్కువప్లాస్టిక్ నిషేదించాలనే ఆలోచన వచ్చిందన్నారు. 2023 జనవరి 1 నుండి 125 మైక్రాన్ల కంటే తక్కువప్లాస్టిక్ నిషేదించనున్నట్లు తెలిపారు.జీవిఎంసి కమిషనర్ లక్ష్మిశ మట్లాడుతూ విశాఖలో రోజుకు 800 టన్నుల చెత్త లో 300టన్నులప్రమాదకర ప్లాస్టిక్ వుందని, ప్రజలు ప్లాస్టిక్ వినియోగం పై శ్రద్ధ చూపించాలన్నారు. 75 మైక్రాన్ల కంటేతక్కువ ప్లాస్టిక్ వినియోగించే వస్తువులపై నిషేదం ఉంటుదని, సింహాచల గిరి ప్రదక్షినలో ఈసారి వాటర్ప్యాకేట్స్ స్థానంలో మంచినీటిని సరఫరా చేస్తామన్నారు. త్వరలో పరిశ్రమల యాజమాన్యాలతో సమావేశంఏర్పాటు చేసి ప్లాస్టిక్ ఉత్పత్తుల పై వినియోగంపై అవగాహన కల్పిస్తామన్నారు. ప్లాస్టిక్ నిషేధం ద్వారాజరిమానా కంటే చైతన్యం తీసుకురావడం ముఖ్య ఉద్దేశ్యమన్నారు.అనంతరం జిల్లా కలెక్టర్, జి.వి.యం.సి. కమిషనర్ లక్షిశ తో కలిసి "2022 జూన్ 5 వతేది నుండివిశాఖ నగరంలో ప్లాస్టిక్ నిషేదం. నిషేదం.. నిషేదం..." పోస్టర్ ను విడుదల చేశారు.

# పరవాడ మండలం సర్పంచుల సంఘం గౌరవ అధ్యక్షులుగా సిరిపురపు

## మండల అధ్యక్షులు గా ఇంజినేర్ అప్పారావు సంఘం కార్యదర్శిగా కన్నూరుదేవి



పరవాడ(విజయభాను న్యూస్) : పరవాడ మండలం జిల్లా పరిషత్ అతిథి గృహం లో జిల్లా సర్పంచుల సంఘం అధ్యక్షులు చింతకాయల సుజాత ముత్యాలు అధ్యక్షతన లో జరిగిన పరవాడ మండలం సర్పంచ్ ల సంఘం జరిగిన ఎన్నికలలోమండల అధ్యక్షులుగా వెన్నెల అప్పారావు (వెన్నెలపాలెం సర్పంచ్) ని ఎకీగ్రీవంగా ఎన్నుకోవడం జరిగినది.మండల ప్రదాన కార్యదర్శి కన్నూరు దేవి వెంకటరమణ (తానం సర్పంచ్) ఏకగ్రీవంగాఎన్నుకున్నారు. ఉపాధ్యక్షులు గాశివలంక లక్ష్మి ( చీపురుపల్లి సర్పంచ్),కార్యదర్శి గా గొల్లవిల్లి కృష్ణవేణి (కన్నూరు సర్పంచ్) కోసాదికారి బొద్దపుశ్రీనివాసరావు (ఇ. బోనంగి సర్పంచ్ ),కార్యవర్గ సభ్యులుగా బండారు కల్పనా రాజశేఖర్ పి.బోనంగి సర్పంచ్ ,పల్లానాగమణి ( పెదముసిడివాడ సర్పంచ్) , కురు పూజ శేఖర్ (భరణికం సర్పంచ్) ,మోటూరు సన్యాసినాయుడు (రావాడ సర్పంచ్) , కుంద్రపు వరలక్ష్మి సీతారామయ్య (నాయుడు పాలెం సర్పంచ్) ,చేపల మసేను (తిక్కవానిపాలెం సర్పంచ్) ,చింతకాయల సుజాత ముత్యాలు (ముత్యాలంపాలెం సర్పంచ్) ,బొండా కనకారావు (కలపాక సర్పంచ్) ,గొర్ల గోపి అమ్మలు (గొర్లివానిపాలెం సర్పంచ్) తథితర్లునుసర్పంచ్ లు అందరూ ఎకైగ్రీవ్రంగా ఎన్నుకోవడం జరిగింది.

# "ధాన్ ఫౌండేషన్" సభ్యులు ప్లాస్టిక్ నిషేధానికి సహకరించండి

## - జివిఎంసి కమిషనర్ డాక్టర్ జి.లక్ష్మీశ



విశాఖపట్నం(విజయభాను న్యూస్): "ధాన్ ఫౌండేషన్" సభ్యులు నగరంలో ప్లాస్టిక్ నిషేధానికి సహకరించాలని జివిఎంసి కమిషనర్ డాక్టర్ జి. లక్ష్మీశ తెలిపారు. సోమవారం "ధాన్ ఫౌండేషన్" ఆహ్వానం మేరకు విశాఖ పబ్లిక్ లైబ్రరీలో"ధాన్ ఫౌండేషన్" వ్యవస్థాపకురాలు రమాప్రభ ఆహ్వానం మేరకు జివిఎంసి కమిషనర్, "ధాన్ ఫౌండేషన్" గ్రూపు సభ్యులు, గ్రూపు వాలంటీర్లతో సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ గతంలో చెత్త నుండి తడి-పొడి చెత్త వేరు చేయడంపై వారు ప్రజలకు అవగాహన కల్పించిన విషయం ఇంకామర్చి పోరానిదని, అదే స్ఫూర్తితో "ధాన్ ఫౌండేషన్" వారు విశాఖ నగరాన్నిపరిశుభ్ర నగరంగా తీర్చిదిద్దడంతో పాటు, ప్లాస్టిక్ రహిత నగరంగా తీర్చిదిద్దేందుకు సహకరించాలని తెలిపారు. పనికిరాని చెత్త లేదా ప్లాస్టిక్ నుండి సృజనాత్మకమైన, వినియోగకరమైన వస్తువులు మన ఇంటి వద్దే తయారు చేసుకోవచ్చని తెలిపారు. ఉపయోగంలోలేని వస్త్రాలను గుడ్డ సంచులుగామార్చుకోవచ్చని తెలిపారు. పర్యావరణ దినోత్సవం సందర్భంగా నగరంలోజూన్-5వ తేదీ నుండి ప్లాస్టిక్ ను పూర్తిగా నిషేధించడం జరుగు తుందని, అందుకు"ధాన్ ఫౌండేషన్" సహకరించాలని తెలిపారు. ఫ్లెక్షి బ్యానర్లు బదులువస్త్రంతో తయారైన బ్యానర్లను ఉపయోగించేలా ప్రజలకు మీ ద్వారాఅవగాహన కల్పించాలని, మీ గ్రూపు సభ్యులలో ఎవరైనా టైలర్లు ఉంటే క్లాత్సంచులను తయారు చేసి, విక్రయించి నట్లయితే జివిఎంసి ఆ సంచులను కొనుగోలుచేసేందుకు సిద్ధంగా వుందని తెలిపారు.అనంతరం "ధాన్ ఫౌండేషన్" వ్యవస్థాపకురాలు రమాప్రభ మాట్లాడుతూ "ధాన్ ఫౌండేషన్" సేవలను జివిఎంసి లో భాగస్వామ్యం చేసినందుకు కమిషనర్ కుకృతజ్ఞతలు తెలిపారు. అలాగే జివిఎంసికి ప్లాస్టిక్ నిషేధంపై సహాయ సహకారాలు అందించే భాగంగా హెచ్.పి. సి.ఎల్. సహకారంతో ప్లాస్టిక్ క్యారీబ్యాగులు వాడరాదని ఇప్పటికే అవగాహన కార్యక్రమాలు చేస్తున్నామని,హెచ్.పి.సి.ఎల్. వారి సౌజన్యంతో నగరంలో చాల చోట్ల వస్త్రపు సంచులనుపంపిణీ చేసామని తెలిపారు.

# ప్లాస్టిక్ నియంత్రిస్తే పర్యావరణాన్ని పరిరక్షించుకోవచ్చు

## - ప్లాస్టిక్ రహిత నగరంగా విశాఖను తీర్చిదిద్దాలి - జూన్ 5వ తేదిన లక్ష మొక్కలు నాటాలి - జిల్లా కలెక్టర్ డా.ఎ.మల్లికార్జున






విశాఖపట్నం (విజయభాను న్యూస్) : ప్లాస్టిక్ నియంత్రిస్తే పర్యావరణాన్ని పరిరక్షించుకోవచ్చునని జిల్లా కలెక్టర్ డా.ఎ.మల్లికార్జున తెలిపారు. సోమావారం ఉదయం కలక్టరేట్కార్యాలయ సమావేశ మందిరంలో ఆయన మాట్లాడుతూ జూన్ 5వ తేదిన ప్రపంచపర్యావరణ దినోత్సవంను పురస్కరించుకొని లక్ష మొక్కలు నాటే కార్యక్రమంప్రారంభిస్తామన్నారు. మూడు రోజుల ముందు నుంచే మొక్కలు, అక్కడ కావాల్సిననీరు సిద్ధం చేసుకోవాలని అధికారులను ఆదేశించారు.జూన్ 5వ తేది నుంచి జి.వి.యం.సి సహకారంతో సింగిల్ యూస్ ప్లాస్టిక్ నిషేధంచెయ్యటం జరుగుతుందన్నారు. మానవాళికి హాని కలిగించే ప్లాస్టిక్ ను నిర్మూలిద్దాం, ఆరోగ్యాన్ని కాపాడుకుందాం అని పిలుపునిచ్చారు. ఇందులో బాగంగా రైతు బజార్లు, షాపులు, మల్టీప్లెక్సులు దగ్గర ప్లాస్టిక్ కవర్ల అమ్మకాలు పూర్తిగా నిషేధించాలనిసూచించారు. 75 మైక్రాన్ల కన్నా తక్కువ మందం గల ప్లాస్టిక్ కవర్లు వినియోస్తేచర్యలు తీసుకుంటామన్నారు. ప్రజలకు ప్లాస్టిక్ వాడకుండా గుడ్డ సంచులు పంపిణీచేస్తామన్నారు. ప్లాస్టిక్ నీటి సీసాలు, ప్లాస్టిక్ సంచులు పూర్తిగా నిషేధించాలన్నారు.ప్లాస్టిక్ బదులు ప్రత్యమ్నాయంగా కాగితం, వస్త్ర, నూలు సంచులనుఉపయోగించాలన్నారు. ప్రభుత్వ కార్యాలయాల్లో, గ్రామ సచివాలయాల్లో సే నో టుప్లాస్టిక్ అని డిస్ప్లే బోర్డులు పెట్టి ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. ప్లాస్టిక్రహిత నగరంగా విశాఖను తయారు చేసేందుకు అందరూ సహకరించాలన్నారు.దేవస్థానాలకు నిత్యం వెళ్లే ప్రజలు ఎక్కువ ఉన్నందున జిల్లాలో గల అన్నిదేవస్థానాల దగ్గర తరుచూ మైకులు ద్వారా ప్రచారం చేసి ప్రజలకు సింగిల్ యూస్ప్లాస్టిక్ నిషేధం కోసం అవగాహన కల్పించాలన్నారు.బాల కార్మిక వ్యవస్థను పూర్తిగా నిషేధించాలని కార్మిక శాఖ అధికారులకు జిల్లాకలెక్టర్ ఆదేశించారు.ఈ కార్యక్రమంలో జీ.వి. యం.సి. కమిషనర్ లక్ష్మీ షా, జాయింట్ కలెక్టర్కె.యస్.విశ్వనాథన్, జిల్లా రెవెన్యూ అధికారి శ్రీనివాస మూర్తి, ,జిల్లా అధికారులుతదితరులు పాల్గొన్నారు.

# అసాంఘిక శక్తులను ఏరివేస్తున్న ఏయూ

## టీడీపీ నాయకులు అసత్యాలను ప్రచారం చేయడం మానుకోవాలి

ఏయూ (విజయభాను న్యూస్): విశ్వవిద్యాలయానికి ప్రభుత్వనుంచి రావాల్సిన బ్లాక్గ్రాంట్ నిధులను పక్కదారి పట్టించి పసుపు, కుంకుమ పేరుతో కోట్లాది రూపాయలు దోచుకున్న తెలుగుదేశం పార్టీకి ఏయూ గురించి మాట్లాడే అర్హత లేదు. విద్యావిధానాన్ని, విద్యా వ్యవస్థను పూర్తిగా నాశనం చేసి, ప్రభుత్వ విశ్వవిద్యాలయాను నిర్వీర్యం చేసిన ఘనత తెలుగుదేశం పార్టీది. విద్యావ్యవస్థను గాలికొదిలేసి, విద్యా రంగాన్ని భ్రష్టుపట్టించిన టీడీపీ నేడు వేదాలు వల్లించినట్లు మాట్లాడటం ఆశ్చర్యాన్ని కలిగిస్తోంది. దారితప్పిన విద్యావిధానాన్ని సక్రమమార్గంలో పెడుతూ విద్యార్థులకు ఉపయుక్తగా, ప్రశాంతమైన వాతావరణాన్ని కల్పిస్తూ, బోధన, పరిశోధనలను పటిష్టం చేస్తున్న రాష్ట్ర ముఖ్యమంత్రి వై.ఎస్ జగన్ మోహన రెడ్డి పేరు తలచే అర్హతకూడా టీడీపీ నాయకులకు లేదు. ప్రభుత్వ విశ్వ విద్యాలయాలను గాలికొదిలేసి బంధు, కుల, హితులకు సంబంధించిన గీతం వంటి విద్యాసంస్థలకు లబ్ది చేకూర్చే విధంగా ప్రవర్తించిన టీడీపీ నాయకులు, అధినేతలను ఏయూ గురించి ప్రస్తావించడం, మాట్లాడటం దెయ్యాలు వేదాలు వల్లించడంతో సమానం. అదే విధంగా పవిత్రమైన ఏయూను గతంలో మీ పార్టీ నాయకుడు ఎం.వి.వి.ఎస్ మూర్తి దెయ్యాలకొంప అని ప్రస్తావించిన విషయం, తదనంతర పరిణామాలను ప్రజలు ఇంకా మరచిపోలేదు. అనవసరంగా ఏయూ గురించి నోరు పారేసుకోవడం మానుకోవాలని హితవు పలుకుతున్నాము. ఇటీవల గీతం విద్యాసంస్థల్లో గంజాయి వినియోగంపై వచ్చిన వార్తలను టీడీపీ నాకులు మరో పర్యాయం చదివి, వీక్షిస్తే బాగుంటుందని తెలియ జేస్తున్నాము. మీ బంధువుల నిర్వహణలో ఉన్న విద్యా సంస్థల్లో విద్యార్థులకు బధ్రతలేని పరిస్థితి ఉంది.వారిని వ్యవసపరులుగా మారుస్తున్న సంస్కృతి మీ దగ్గర ఉంది. దీనికి పూర్తి భిన్నంగా ఏయూలో విద్యార్థులకు పూర్తి ప్రశాంత వాతావరణాన్ని కల్పించడం జరుగుతోంది.ఇప్పటి వరకు ఏ ఒక్క ఏయూ విద్యార్థి మధ్యం సేవించినట్లు గాని, డ్రగ్స్ తీసుకున్నట్లుగా ఎక్కడా దర్శనమివ్వలేదు. అటువంటిది ఏయూ విద్యార్థులు డ్రగ్స్ తీసుకుంటున్నారని టీడీపీ నాయకులు ఏ విధంగా మాట్లాడతారు. నిర్మాణుశ్య ప్రాంతం కావడంతో వ్యసనపరులు ఈ ప్రాంతాన్ని తమకు అనుకూలంగా మార్చుకున్నారు. దీనిని గుర్తించి ఎన్నో వ్యయప్రయాసలకోర్చి దీనిని ఏయూ ప్రక్షాళన చేస్తున్న వాస్తవాన్ని టీడీపీ నాయకులు ముందుగా గుర్తించాలి. గతంలో మీ పరిపాలన కాలంలో అసాంఘిక శక్తులకు అడ్డాగా మారిన పలు ప్రాంతాలను ప్రక్షాళన చేసే కార్యక్రమాన్ని ఏయూ ఎంతో సాహసోపేతంగా చేపట్టింది. ఏయూ ఇంజనీరింగ్ కళాశాల వెనుకభాగంలో దాదాపు 50 సంవత్సరాలుగా ఎవ్వరూ లోనికి ప్రవేశించలేని దట్టమైన పొదలను ఆకతాయిలు,బయటి వ్యక్తులు అసాంఘిక కార్యక్రమాలకు, అడ్డాగా మార్చుకోగా సమస్యాత్మక ప్రాంతాలను గుర్తించి సంవత్సరం నుంచి ఏయూ సెక్యూరిటీ, పోలీసు శాఖ సహాయంతో వీటిని అదుపులోనికి తీసుకురావడం జరిగింది. నాడు-నేడులో భాగంగా క్లీన్ యూనివర్సిటీ పనులను గత 10 రోజుల నుంచి 7 జేసీబీలను ఏర్పాటు చేసి తుప్పలను తొలగించడం జరిగింది. ఈ కార్యక్రమం పట్ల నగర ప్రజలు సంతోషాన్ని, హర్షాన్ని వ్యక్తం చేస్తున్నారు. దీనికి చూసి ఓర్వలేని టీడీపీ నాయకులు ప్రజలను పక్కదోవ పట్టించే విధంగా సామాజిక మాధ్యమాలలో వ్యాఖ్యలు చేయడం, అవాస్తవాలను ప్రచారం చేయడం ఖండిస్తున్నాము

రాష్ట్రంలో అత్యున్నత ప్రమాణాలతో విద్యను అందిస్తూ ఉపాధి అవకాశాలను కల్పించడానికి రాష్ట్ర ప్రభుత్వం, విశ్వవిద్యాలయాలు నిరంతరం పని చేస్తున్నాయి. గతంలో ఎన్నడూ లేని విధంగా ఆంధ్రవిశ్వవిద్యాలయం ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థులతో పోటీ పడుతూ సైన్స్, ఆర్ట్స్ కళాశాలకు చెందిన విద్యార్థులు భారీ వేతనాలతో ఉపాధి అవకాశాలను దక్కించుకోవడం ప్రగతికి ప్రత్యక్ష నిదర్శనం. ఇప్పటికైనా వాస్తవాలను తెలుసుకుని టీడీపీ నాయకులు మాట్లాడాలని హెచ్చరిస్తున్నాము. లేని పక్షంలో వర్సిటీ విద్యార్థులు టీడీపీ నాయకులకు తగిన గుణపాఠం చెప్పడం తథ్యం.

# మహాప్రభో 79వ వార్డులో సమస్యలును పరిష్కరించండి

## 79వ వార్డు కార్పొరేటర్ రౌతు శ్రీనువాస్




పరవాడ(విజయభాను న్యూస్) : 79వ వార్డు పరిధి దేశపాత్రునిపాలెం రెవెన్యూ లో గల కాలనీలు ,అగనంపూడి పరిధిలోగల శిరిడి సాయి నగర్ ,ఇస్పాత్ నగర్, శనివాడ,ప్రశాంతి నగర్, శ్రీనివాస నగర్ ,అన్నపూర్ణ నగర్ తారకరామా కాలనీ,పాత అగనంపూడి ,లంకెలపాలెం పరిధి గొల్లపేట తదితర ప్రాంతాల్లో సుమారు 70% వీధి దీపాలు వెలుగుట లేదు అని వార్డు కార్పొరేటర్ రౌతుశ్రీనువాసురావు అవేదన వ్యక్తం చేసారు. దీని వలన దొంగతనాలు, దోపిడీలు, విష పురుగులు కాటు వేయడం,ప్రమాదాలు ఎక్కువగా జరగడం, ముఖ్యంగా మహిళలపై ఆకతాయిల వేధింపులు ఎక్కువగా జరుగుచున్నవిఅన్నారు . .దీనిపై దఫా దఫాలుగా అధికారులకు, మరియు కాఫీ విత్ కార్పొరేటర్ కార్యక్రమంలో మేయర్ కి , కమీషనర్ కి, మరియు అధికారులకు నేను స్వయంగా వీధులన్నీ తిరిగి వెలగని ఎలక్ట్రికల్ ఫోల్ నెంబర్లను రాతపూర్వకంగా వ్రాసి వారికి ఇచ్చుట జరిగినది అని అన్నారు .కానీ ఇంతవరకూ వాటిపై ఎటువంటి చర్యా తీసుకోలేదు అని అవేదన పడ్డారు. కార్పొరేటర్ గెలిచి కనీసం వీధి దీపాలు వెలిగించ లేకపోవడం చాలా బాధాకరంగా ఉంది అన్నారు. స్వచ్ఛ సర్వేక్షన్ లో మంచి స్థానము సంపాదించాలన్న తపనే కాదు, ప్రజలుకు కూడా వారి ఇబ్బందులను మనము పరిష్కరించాల్సిన బాధ్యత మనపై ఉందని నేను తెలియజేసారు.. వార్డులో ప్రజలు ఇన్ని ఇబ్బందులు పడుతుంటే అధికారులు చాలా నిర్లక్ష్యంగా సమాధానం చెబుతూ కుంటిసాకులు చెబుతూ వ్యవహరిస్తున్నారు అని అన్నారు .కనుక వెంటనే కమిషనర్ స్పందించి వెలగని వీధి లైట్లు అన్ని మరమ్మతులు చేయించ వలసిందిగా డిమాండ్ చేస్తూ లేనిపక్షంలో జోనల్ కార్యాలయం ముందు నిరసన కార్యక్రమానికి కూర్చుంటానని పత్రికా ప్రకటన ద్వారా కార్పొరేటర్ రౌతు శ్రీనువాస్ తెలిపారు.

# మీరు స్వేచ్ఛగా కలలు కనండి వాటి సహకారానికి నేనున్నాని ప్రధాని భరోసా

## వర్చువల్ విధానంలో ప్రసంగించిన ప్రధాన మంత్రి నరేంద్ర మోడి

శ్రీకాకుళం : మీరు స్వేచ్ఛగా కలలు కనండి వాటి సహకారానికి నేనున్నాను అంటూ ప్రధాన మంత్రి నరేంద్ర మోడి భరోసా కల్పించారు. కోవిడ్ లో తల్లితండ్రులను కోల్పోయి, నిరాధారణకు గురైన బాలలను ఉద్దేశించి బాలలకు పి.యం.కేర్స్ ఫర్ చిల్డ్రన్ పథకం ద్వారా అందించే సంక్షేమ పథకాల గూర్చి ప్రధాన మంత్రి వర్చువల్ విధానంలో సోమవారం ప్రసంగించారు. జిల్లా నుండి ఈ కార్యక్రమంలో కేంద్ర జలశక్తి, గిరిజన వ్యవహారాల శాఖ మంత్రి విశ్వేశ్వరతుడు ,జిల్లా కలెక్టర్ శ్రీకేష్ లాఠకర్, శాసన మండలి సభ్యులు పి.బి.ఎన్ మాధవ్ శ్రీకాకుళం కలెక్టర్ కార్యాలయ సమావేశమందిరం నుండి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రధానమంత్రి మాట్లాడుతూ తల్లి దండ్రులు కోల్పోయినా మీకు ఓదార్చడం ఎవ్వరి తరం కాదన్నారు. అటువంటి పిల్లలకు మానసికంగా సిద్ధం చేయాలని అందుకు సహకారం అందించాలనే లక్ష్యంతో పీఎం కేర్స్ ఫర్ చిల్డ్రన్ పథకాన్ని ప్రవేశ పెట్టడం జరిగిందన్నారు. కార్యక్రమం అనంతరం కేంద్ర జలశక్తి, గిరిజన వ్యవహారాల శాఖ మంత్రి విశ్వేశ్వరతుడు మాట్లాడుతూ పీఎం కేర్స్ ఫర్ చిల్డ్రన్ పథకంను భారత ప్రధాని 2021 మే 29న ప్రారంభించినట్లు తెలిపారు. ఈ సమయంలో







కోవిడ్-19 మహమ్మారి కారణంగా తల్లిదండ్రులు లేదా చట్టపరమైన సంరక్షకులు లేదా దత్తత తీసుకున్న తల్లిదండ్రులు లేదా జీవించి ఉన్న తల్లిదండ్రులను కోల్పోయిన పిల్లలను ఆదుకోవడం ఈ పథకం లక్ష్యమని, 11 మార్చి, 2020 నుండి ప్రారంభమై ఫిబ్రవరి 28, 2022తో ముగిసిందన్నారు. ఈ పథకం యొక్క లక్ష్యం పిల్లల సమగ్ర సంరక్షణ మరియు రక్షణను సుస్థిర పద్ధతిలో నిర్ధారించడం, ఆరోగ్య భీమా ద్వారా వారి శ్రేయస్సును అందించడం, విద్య ద్వారా వారిని శక్తివంతం చేసి వారిని సన్నద్ధం చేయడం జరుగుతుందని వెల్లడించారు. 23 సంవత్సరాల వయస్సులో ఆర్థిక సహాయంతో స్వయం సమృద్ధి కోసం పోలీసులు, డిసిపియు మరియు పౌర సమాజ సంస్థల సహకారంతో డిఎంఎస్ పిల్లలను గుర్తించినట్లు చెప్పారు. గుర్తించిన పిల్లలను చైల్డ్ వెల్ఫేర్ కమిటీ (సిడబ్ల్యుసి) ముందు హాజరుపరచడమైనదని, సిడబ్ల్యుసి తల్లిదండ్రుల మరణానికి గల కారణాన్ని ధృవీకరించిన తర్వాత, పిఎం కేర్స్ ఫర్ చిల్డ్రన్ పోర్టల్‌లో పిల్లల వివరాలతో పాటు డిఎమ్ పరిశీలన కోసం అప్‌లోడ్ చేయడం జరిగిందన్నారు. 2019-20 సంవత్సరాల్లో అంరమూ కరోనాతో తీవ్ర ఇబ్బందులకు గురయ్యామన్నారు. కొంత మంది పిల్లలు తమ తల్లదండ్రులను కోల్పోయారని, వారికి సహకారం అందించాలనే లక్ష్యంతో ఈ ప్రధానమంత్రి కార్స్ ఫర్ చిల్డ్రన్ పథకం ప్రవేశ పెట్టారన్నారు. దేశంలోని అన్ని ప్రాంతాల్లో తల్లి దండ్రులను కోల్పోయిన పిల్లలను గుర్తించి వారికి కేంద్ర ప్రభుత్వం నుండి సహాయ సహకారాలు అందిస్తున్నట్లు వివరించారు. శ్రీకాకుళం జిల్లాలో తల్లితండ్రులను కోల్పోయిన వారు 9 మంది ఉన్నారని, వారి గురించి ఒకొక్క ఫీల్డర్ ఇవ్వడం జరిగిందని, అందులో పోస్టాఫీసు పాస్ బుక్, ముఖ్య మంత్రి సందేశ పత్రం, ధృవ పత్రం అందజేయడం జరిగిందన్నారు. ప్రతి జిల్లాలో గుర్తించిన వారికి సంబంధిత జిల్లాలో అందజేయడం జరుగుతుందన్నారు. వారికి ప్రభుత్వ, ప్రైవేట్ పాటశాలలో విద్యను అందించడం తోపాటు వారికి పుస్తకాలు, దుస్తులు అందజేస్తుందన్నారు. అలాగే వారికి నెలవారీ స్టై ఫండ్ అందజేయడం జరుగుతుందన్నారు. సంవత్సరానికి రూ.20,000 వేల రూపాయలు, సాంకేతిక విద్యను అభ్యసించే వారికి రూ. 50,000 అందజేయడం జరుగుతుందన్నారు. ఈ పథకాలు పొందడానికి ఏటువంటి ప్రయాస పడవలసిన అవసరం లేదన్నారు. దేశ ప్రధాని, ప్రభుత్వ యంత్రాంగం మీ వెంట ఉన్నారని, మీరు ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని హితవుపలికారు.

మీ సమస్యలను డ్యాన్స్ బోర్డులో పెట్టాలని చెప్పారు. జిల్లా కలెక్టర్ మీ అందరికీ గార్డెన్ ఉంటారన్నారు. జిల్లా కలెక్టర్ శ్రీకేష్ లాఠకర్ మాట్లాడుతూ జిల్లాలో కోవిడ్ లో తల్లిదండ్రులను కోల్పోయిన పిల్లలకు గార్డెన్ గా ఉంటాయన్నారు. ఏ సమస్య వచ్చినా తెలియజేయాలని చెప్పారు. సమస్యలు గ్రీవెన్స్ కు తెలియజేస్తే 15 రోజులు లేదా నెల రోజుల్లో సమస్య పరిష్కరిస్తామన్నారు. వెబ్ సైట్ ద్వారా సమస్యలు తెలియజేయాజేస్తే సమస్యలు పరిష్కారమవుతాయని చెప్పారు. శాసన మండలి సభ్యులు పి.బి.ఎన్ మాధవ్ మాట్లాడుతూ శ్రీకాకుళం జిల్లాలో తల్లితండ్రులను

కోల్పోయిన వారు 9 మంది ఉన్నారని, వారి గురించి ఒకొక్క ఫీల్డర్ ఇవ్వడం జరిగిందని, అందులో పోస్టాఫీసు పాస్ బుక్, ముఖ్య మంత్రి సందేశ పత్రం, ధృవ పత్రం అందజేయడం జరిగిందన్నారు. ప్రతి జిల్లాలో గుర్తించిన వారికి సంబంధిత జిల్లాలో అందజేయడం జరుగుతుందన్నారు. వారికి ప్రభుత్వ, ప్రైవేట్ పాటశాలలో విద్యను అందించడం తోపాటు వారికి పుస్తకాలు, దుస్తులు అందజేస్తుందన్నారు. అలాగే వారికి నెలవారీ స్టై ఫండ్ అందజేయడం జరుగుతుందన్నారు. సంవత్సరానికి రూ.20,000 వేల రూపాయలు, సాంకేతిక చదువులు చదువుకొనే వారికి రూ. 50,000 అందజేయడం జరుగుతుందన్నారు.

జిల్లాలో పి.ఎం కారెస్ ఫర్ చిల్డ్రన్ పథకంలో 9 మంది పిల్లలు ఉన్నారని, వారికి కేంద్ర జలశక్తి, గిరిజన వ్యవహారాల శాఖ మంత్రి విశ్వేశ్వరతుడు జిల్లా కలెక్టర్ శ్రీకేష్ లాఠకర్, శాసన మండలి సభ్యులు పి.వి.ఎన్ మాధవ్ పథకానికి సంబంధించి జిల్లాలో తల్లి దండ్రులను కోల్పోయిన 9 మంది ఉన్నారని, వారికి పోస్టాఫీసు పాస్ బుక్, ముఖ్య మంత్రి సందేశ పత్రం, ధృవ పత్రం సర్టిఫికెట్లు అందజేశారు.

ఈ కార్యక్రమంలో పి.యం.కేర్స్ పథకం కార్యక్రమంలో శాసనమండలి సభ్యులు పి.వి.ఎన్. మాధవ్, జిల్లా ఎస్పీ రాధిక, సమగ్ర గిరిజనాభివృది సంస్థ పిఓ బి.నవ్య, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి మీనాక్షి, గిరిజన సంక్షేమ శాఖ ఉప సంచాలకులు కమల, ఐసీడీఎస్ పిడి అనంతలక్ష్మి, తల్లి దండ్రులు కోల్పోయిన పిల్లలు వారి సంరక్షకులు, తదితరులు పాల్గొన్నారు.

# శ్రీకాకుళం రైల్వే స్టేషన్ లో పాదచారి వంతెన ప్రారంభం



పరిశీలించారు. స్టెయిన్లెస్ స్టీల్ తో ఏర్పాటు నిర్మించిన, ఈ బ్రిడ్జ్ దేశంలోనే రెండవది కావడం విశేషమన్నారు. త్వరితగతిన నిర్మాణ పనులు పూర్తి చేసి,వారధిని ప్రయాణి కులకు అందుబాటులోకి తీసుకు వచ్చేలా కృషి చేసిన తూర్పు తీర రైల్వే డి ఆర్ ఎం అనూప్ కుమార్ శతపతి, సిబ్బంది ని స్పీకర్ అభినందించారు. శ్రీకాకుళం జిల్లాలో గల ఆమదాలవలస రైల్వేస్టేషన్ పురాతనమైందని, అటువంటి రైల్వేస్టేషనుకు మహర్దశ పట్టేలా సంబంధిత శాఖ అధికారులు సేవలను విస్తరించేలా చొరవ చూపడం అభినందనీయమన్నారు. ఆమదాలవలస రైల్వే ఫుట్ ఓవర్ బ్రిడ్జి శిధిలావస్థకు చేరుకుందని, ప్రయాణీకులకు అసౌకర్యం కలగకుండా ఉండేందుకు నూతన ఫుట్ ఓవర్ బ్రిడ్జిని నిర్మించాలనేది దశాబ్ద కాలంగా ఈ ప్రాంత ప్రజానీకం యొక్క ఆరాటం అన్నారు.20 గ్రామాల ప్రజానికం రైల్వే రోడ్డుకు ఇరువైపులా రాకపోకలను సాగిస్తున్నారన్నారు.శిథిలావస్థకు చేరుకున్న ఫుట్ ఓవర్ బ్రిడ్జ్ స్థానములో కొత్త బ్రిడ్జి నిర్మాణానికి తాను ప్రతిపక్ష పార్టీ నేతగా ఉన్న సమయంలో రైల్వే ఉన్నతాధికారులతో ప్రాతినిధ్యం చేశానన్నారు.ఇందుకోసం ప్రత్యక్ష పోరాటాలు కూడా తన ఆధ్వర్యంలో నిర్వహించిన విషయాన్ని స్పీకర్ గుర్తు చేశారు.ఈ ప్రాంత ప్రయాణికుల మెరుగైన సౌకర్యాల కోసం పోరాటానికి కూడా వెనుకాడని విషయాన్ని,అప్పటి సంఘటనలను స్పీకర్ గుర్తు చేశారు.ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత, స్పీకర్ గా తాను బాధ్యతలు చేపట్టిన అనంతరం దీనికోసం పలు మార్లు రైల్వే ఉన్నత అధికారులతో ప్రాతినిధ్యం చేయడం జరిగిందన్నారు.ఈ విషయంలో రాజ్యసభ సభ్యులు విజయసాయిరెడ్డి అందించిన సహకారం మరువలేనిదన్నారు. దీని నిర్మాణం కోసం సంవత్సరాల తరబడిగా, పట్టువదలని పోరాటం, ప్రాతినిధ్యం ల మూలంగా ఫుట్ ఓవర్ బ్రిడ్జ్ నిర్మాణం సాకారం అయిందన్నారు. రైల్వే ఉన్నత అధికారులతో తాను చేసిన ప్రాతినిధ్యం మూలంగా, విశాఖపట్నం- పలాస డి ఎ%శీ% యు పాసింజర్ జూలై 1 నుండి పట్టాలెక్కనుందన్నారు.ఆమదాలవలస రైల్వే స్టేషన్ లో 14 సూపర్ ఫాస్ట్ ఎక్స్ ప్రెస్ లకు త్వరలో హాల్ట్ సౌకర్యం కలగనుందని తెలిపారు.ఇందుకు తూర్పుతీర ఉన్నతాధికారులు స్పష్టమైన హామీ ఇచ్చినట్లు స్పీకర్ తెలిపారు. ఆమదాలవలస నియోజకవర్గ పరిధిలో పొందూరు సమీపంలో ఊసవానిపేట వద్ద రూ.42 కోట్లతో రోడ్ ఓవర్ బ్రిడ్జ్ నిర్మాణానికి తూర్పు తీర రైల్వే ఉన్నతాధికారులు ఆమోదం తెలిపారన్నారు.కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు భాగస్వామ్యంతో ఆర్.ఓ.బి ఏర్పాటు కానుందని అన్నారు.ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి,ఇతర అధికారులు దీనికి సంబంధించిన పనులు ఇప్పటికే పూర్తిచేసినట్లు ఆయన చెప్పారు.ఆమదాలవలస రోడ్ అండర్ టన్నెల్ లో నీటి నిల్వ సమస్య ఉందని, నీరు నిలిచిపోవడంతో కొన్నిసమయాల్లో ప్రమాదాలు చోటు చేసుకుంటున్న విషయాన్ని ఉన్నతాధికారులకు తెలియజేయడం జరిగిందన్నారు..ఆధునిక పరికరాల సహాయంతో వాటర్ స్టాగ్నేషన్ లేకుండా చూస్తామని, డి ఆర్ ఎం స్పష్టమైన హామీ ఇచ్చారన్నారు. ఈ దిశగా పనులు కూడా ప్రారంభించడం హర్షణీయమన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర యువజన విభాగ ప్రధాన కార్యదర్శి తమ్మినేని చిరంజీవి నాగ్, బొడ్డేపల్లి రమేష్ కుమార్, అల్లంశెట్టి ఉమామహేశ్వరరావు, జె కె వెంకబాబు,గురుగుబెల్లి శ్రీనివాసరావు, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కూసుమంచి శ్యాం ప్రసాద్, శిల్లా మళ్ళీ,బొడ్డేపల్లి రవి కుమార్, బొడ్డేపల్లి నారాయణ రావు తదితర వైఎస్ఆర్ సిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# యూపీఎస్సీ సివిల్స్-2021 తుది ఫలితాలు విడుదల


ప్రకటించింది.

**సత్తా చాటిన తెలుగువాళ్లు..**

మరోవైపు సివిల్స్ ఫలితాల్లో తెలుగు రాష్ట్రాల విద్యార్థులు సత్తా చాటారు. యశ్వంత్‌కుమార్‌రెడ్డికి 15వ ర్యాంకు రాగా.. పూసపాటి సాహిత్య (24),మంత్రి మౌర్య భరద్వాజ్ (28), కొప్పిశెట్టి కిరణ్మయి (56), శ్రీపూజ (62), గడ్డం సుధీర్‌కుమార్‌రెడ్డి (69), ఆకునూరి నరేశ్ (117), అరుగుల స్నేహ (136), బి.చైతన్యరెడ్డి (161), ఎస్.కమలేశ్వరరావు (297), విద్యామరి శ్రీధర్ (336), దిబ్బడ ఎస్వీ అశోక్ (350), గుగులావత్ శరత్ నాయక్ (374), నల్లమోతు బాలకృష్ణ (420), ఉప్పులూరి చైతన్య (470), మన్యాల అనిరుధ్ (564), బిడ్డి అఖిల్ (566), రంజిత్‌కుమార్ (574), పాండు విల్సన్ (602), బాణావత్ అరవింద్ (623), బచ్చు స్మరణ్‌రాజ్ (676) ర్యాంకులు సాధించారు.

# మోసపూరిత హామీలతో వంచించిన చంద్రబాబును ప్రజలు ఎన్నటికీ నమ్మరు

- సివిల్స్ ర్యాంకర్లకు శుభాకాంక్షలు
- ట్విట్టర్ వేదికగా ఎంపీ(రాజ్యసభ) విజయసాయి రెడ్డి



విశాఖపట్నం(విజయభాను న్యూస్): వ్యవస్థలను మేనేజ్ చేస్తేనో, అను'కుల మీడియా రాతలు రాస్తేనో అధికారం రాదని, ప్రజల మనస్సులో స్థానం సంపాదించాలని, అప్పుడే ప్రజలు పట్టం కడతారని చంద్రబాబు గ్రహించాలని రాజ్యసభ సభ్యులు వైకాపా జాతీయ ప్రధాన కార్యదర్శి విజయసాయి రెడ్డి హితవు పలికారు. సోమవారం ట్విట్టర్ వేదికగా పలు అంశాలు ఆయన వెల్లడించారు. నాలుగు పార్టీల పొత్తుతో కేవలం ఒక శాతం తేడాతో తెలుగుదేశం పార్టీ 2014 ఎన్నికల్లో గెలిచిన విషయాన్ని గుర్తుచేసారు. 600 హామీలిచ్చి ప్రజలను మాయచేసాడని, మోసపూరిత హామీలతో ప్రజలను వంచించిన చంద్రబాబును రాష్ట్ర ప్రజలు ఎంతమాత్రం నమ్మే పరిస్థితి లేదని అన్నారు. చంద్రబాబు ఇంట్లో కూర్చొని కిచిడీ కేబినెట్ ఏర్పాటు చేసుకుని భ్రమల్లో బతకాల్సిందేనని ఏద్దేవా చేసారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి దావోస్ పర్యటన పై రాష్ట్ర వ్యాప్తంగా ప్రశంసలు వెల్లువెత్తుతుంటే ఆవగింజంత మెదడున్న లోకేష్ మిడిమిడి జ్ఞానంతో ఆరోపణలు చేస్తున్నాడని ఆగ్రహం వ్యక్తం చేసారు. యుపిఎస్ సి సివిల్స్ లో ర్యాంకులు సాధించిన వారిలో 21 మంది తెలుగు వారు కావడం గర్వించదగ్గ విషయంగా ఆయన వ్యాఖ్యానించారు. టాప్ 1,2,3 స్థానాలు మహిళలకు దక్కడం నారీశక్తికి ప్రతీకగా కొనియాడాడు. టాప్ 25 ర్యాంకుల్లో నిలిచిన యశ్వంత్ రెడ్డి (15), పూసపాటి సాహిత్యల(24)లకు శుభాభినందనలు తెలియజేసారు.

# విశాఖ పోర్టు ప్రాజెక్టులపై కేంద్రమంత్రి సమీక్ష

**- విశాఖ పర్యటనలో పోర్టు, షిప్పింగ్ జలరవాణా మరియు ఆయుష్ మంత్రి శర్వానంద్ విశాఖ పర్యటన**

**- అభివృద్ధి పనులపై ఆనందం వ్యక్తం చేసి, చైర్మన్‌ను అభినందించిన మంత్రి**




విశాఖపట్నం (విజయభాను న్యూస్): కేంద్ర పోర్టు షిప్పింగ్ మరియు జలరవాణా, ఆయుష్ మంత్రి శర్బానంద సోనోవాలా విశాఖపట్నం పోర్టు అధారిటీని సందర్శించారు. మే 30, 31 రెండు రోజులు ఆయన పర్యటన సాగింది. మంత్రి తన పర్యటనలో భాగంగా పోర్టులో వివిధ దశల్లో ఉన్న అభివృద్ధి పనులు, సరుకు రవ్వాణా పోర్టు అభివృద్ధికి తీసుకుంటున్న చర్యలు వంటి అంశాలపై పోర్టు చైర్మన్ మరియు సీనియర్ అధికారులతో సమీక్షను నిర్వహించారు. ఈ సందర్భంగా పోర్టులో జరుగుతున్న ప్రాజెక్టుల పనితీరుపై మంత్రి సంతృప్తిని వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా క్రూయిజ్ టెర్మనల్ నిర్మాణం, కవర్డ్ స్టోరేజి యార్డులు, ఫిషింగ్ హార్బర్ ఆధునికీకరణ పనులను త్వరిత గతిన పూర్తి చేయాలని ఆయన పోర్టు అధికారులను ఆదేశించారు. అదే సమయంలో మంత్రి పోర్టు బివోటి ఆపరెటర్లు, పిపిపి ఆపరేటర్లు, పోర్టు యూజర్స్, స్టివెడోర్ అసోసియేషన్ల ప్రతనిధులతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా వారి నుంచి పోర్టులో ఉన్న ఇబ్బందులు ఏమైనా ఉన్నాయా అని అడిగి తెలుసుకున్నారు. పోర్టును మరింత అభివృద్ధి దశకు తీసుకవెళ్లడానికి సూచనలు సలహాలు స్వీకరించారు. పోర్టు ట్రేడ్ యూనియన్లు మరియు అసోసియేషన్ ప్రతినిధులతోనూ మంత్రి సమావేశమయ్యారు. వారి డిమాండ్లను అడిగి తెలుసుకోవడంతో పాటు పోర్టు అభివృద్ధికి అవసరమైన సూచనలను వారి నుంచి స్వీకరించారు. ఈ సదరంర్భంగా పోర్టులో సుమారు 1446 కోట్ల రూపాయల వ్యయంతో చేపడుతున్న పలు ప్రాజెక్టుల స్థితి గతులను తెలుసుకున్నారు. పోర్టులో చేపడుతున్న క్రింది ప్రాజెక్టులపై మంత్రి సమీక్ష నిర్వహించారు. 1. 167 కోట్ల రూపాయలతో చేపట్టిన ఓ ఆర్ 1, ఓఆర్ 2 ప్రాజెక్టుల విస్తరణ పనులకు సంబంధించి పనులు జరుగుతున్న తీరుపై ఆయన సంతృప్తి వ్యక్తం చేశారు. 2023 సెప్టెంబర్ నాటికి ఈ ప్రాజెక్టులు పూర్తి చేసేందుకు అధికారులు కృషి చేస్తున్నారు. ఓఆర్ 3 బెర్త్ ఇప్పటికే విస్తరణ పూర్తి చేసుకుని మనుగడలోకి వచ్చింది. 2. 28 కోట్ల రూపాయల వ్యయంతో ఓఆర్ 1, ఓఆర్ 2 బెర్త్ లపై అగ్నిమాపక వ్యవస్థ ను పెద్ద ఓడలను హ్యాండిల్ చేసేందుకు అనుగుణంగా అభివృద్ధి చేసేందుకు చర్యలు. అక్టోబర్ 2022 నాటికి ఈ పనులు పూర్తయ్యే అవకాశం. 3. 53 కోట్ల రూపాయల వ్యయంతో క్రూయిజ్ టెర్మినల్ ను అభివృద్ధి పరిచేందుకు చర్యలు. ఈ పనులు ఏప్రిల్ 2023 నాటికి పూర్తి చేసేందుకు చర్యలు 4. 288.47 కోట్ల రూపాయల వ్యయంతో డబ్ల్యూ క్యూ 7,8 బెర్త్ ల ఆధునికీకరణ పనులను జనవరి 2025 నాటికి పూర్తి చేసేందుకు చర్యలు 5.165.7 కోట్ల రూపాయల వ్యయంతో డబ్ల్యూ క్యూ 7 బెర్త్ ను పూర్తి స్థాయిలో ఆధునికీకరించేందుకు చర్యలు 6.100 కోట్ల రూపాయలతో ఈక్యూ 6 ప్రాజెక్టును పూర్తి స్థాయిలో ఎరువులను హ్యాండిల్ చేసేలా ఆధునీకీకరణకు చర్యలు 7. 250 కోట్ల రూపాయల వ్యయంతో ఈక్యూ 1 ఏ బెర్త్ ను ఎరువుల హ్యాండ్లింగ్ కోసం పూర్తి స్థాయిలో ఆధునీకరించేందుకు చర్యలు. ఈ క్యూ 1 ప్రాజెక్టును సైతం ఎరువుల కోసం యంత్రీకరించేందుకు చర్యలు 8. 152 కోట్ల రూపాయల వ్యయంతో ఫిషింగ్ హార్బర్ ను ఆధునీకరించేందుకు చర్యలు

9. 40 కోట్ల రూపాయలతో వివిధ డిజిటల్ కార్యక్రమాలను పోర్టు శ్రీకారం చుట్టింది. శాప్ హనా ఉన్నతీకరణ, నూతన పిఓఎస్ వినియోగం, ఇంటిలిజెంట్ ట్రాఫిక్ మేనేజ్ మెంట్ సిస్టం వంటి పనులను జులై 2023 నాటికి పూర్తి స్థాయిలో వినియోగంలోకి తెచ్చేందుకు చర్యలు కేంద్ర మంత్రి తన విశాఖ పర్యటనపై పూర్తి స్థాయిలో సంతృప్తి వ్యక్తం చేశారు. 2 ఏళ్ల తక్కువ సమయంలో పోర్టు ఆదాయాన్ని గణనీయంగా పెంచేందుకు పోర్టు చైర్మన్ చేపట్టిన అభివృద్ధి పనులను ఆయన ప్రశంసించారు.

# సివిల్స్ విజేతలకు సీఎం జగన్ అభినందనలు



తాడేపల్లి: సివిల్స్‌లో ర్యాంకులు సాధించిన వారికి ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అభినందనలు తెలిపారు. 15వ ర్యాంక్ సాధించిన యశ్వంత్ కుమార్‌రెడ్డితో సహా తెలుగు రాష్ట్రాల అభ్యర్థులకు సీఎం అభినందనలు తెలిపారు. పి.సాహిత్య, శ్రుతి రాజ్యలక్ష్మి, రవికుమార్, కె.కిరణ్మయి, పాణి గ్రాహికార్తీక్, జి.సుధీర్ కుమార్‌రెడ్డి, శైలజ, శివానందం, ఏ.నరేష్‌లను సీఎం జగన్ అభినందించారు. సివిల్స్ సర్వీసెస్-2021 ఫలితాలు ఇవాళ (సోమవారం) ఉదయం విడుదల అయ్యాయి. అఖిల భారత సర్వీసుల కోసం యూపీఎస్సీ బోర్డు 685 మందిని ఎంపిక చేసింది. తెలుగు రాష్ట్రాలకు చెందిన యశ్వంత్‌కుమార్ రెడ్డికి 15వ ర్యాంక్ దక్కింది. పూసపాటి సాహిత్యకు జాతీయ స్థాయిలో 24వ ర్యాంక్, శృతి రాజ్యలక్ష్మికి 25వ ర్యాంక్, రవికుమార్‌కు 38వ ర్యాంక్, కొప్పిశెట్టి కిర్మణయికి 56వ ర్యాంక్ దక్కింది. పాణిగ్రహి కార్తీక్‌కు 63వ ర్యాంక్, గడ్డం సుధీర్‌కుమార్‌కు 69వ ర్యాంక్, శైలజ 83వ ర్యాంక్, శివానందం 87వ ర్యాంక్, ఆకునూరి నరేష్‌కు 117వ ర్యాంక్, అరుగుల స్నేహకు 136వ ర్యాంక్, గడిగె వినయ్‌కుమార్ 151 ర్యాంక్, దివ్యాన్షు శుక్లాకు 153వ ర్యాంక్, కన్నెధార మనోజ్‌కుమార్‌కు 157వ ర్యాంక్, బొక్కా చైతన్య రెడ్డికి 161వ ర్యాంక్, దొంతుల జీనత్ చంద్రకు 201వ ర్యాంక్, అకవరం సాస్యరెడ్డికి సివిల్స్ జాతీయ స్థాయిలో 214వ ర్యాంక్ దక్కాయి.

# కళాకారులకు ఉపయుక్తంగా ఓపెన్ ఎయిర్ థియేటర్

**- ఆధునీకరణకు 9.05 లక్షలు విరాళం అందించిన కోరమండల్ పెయింట్స్**

**- వీసీ ప్రసాద రెడ్డికి చెక్‌ను అందించిన సంస్థ ఎండి ఏ.సత్యనారాయణ**




విరాళం చెక్‌ను వీసీ ప్రసాద రెడ్డికి అందజేస్తున్న సత్యనారాయణ, అలేఖ్యలు

ఆంధ్రాయూనివర్సిటీ (విజయభాను న్యూస్) : కళాకారులకు, సాంస్కృతిక కార్యక్రమాల నిర్వహణకు ఉపయుక్తంగా ఆంధ్ర విశ్వవిద్యాలయంలోని ప్రతిష్టాత్మకమైన కె.వి గోపాల స్వామి ఆరుబయలు రంగస్థలం (ఓపెన్ ఎయిర్ థియేటర్)ను అభివృద్ది చేసి అందుబాటు లోనికి తీసుకురానున్నట్లు ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి అన్నారు. సోమవారం ఉదయం ఏయూ పాలక మండలి సమావేశ మందిరంలో కోరమండల్ పెయింట్స్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ ఏ.సత్యనారాయణతో సమావేశమయ్యారు. విశాఖనగరంలో సాంస్కృతిక కార్యక్రమాల నిర్వహణకు, కళలకు పూర్తి స్థాయిలో ప్రోత్సాహాన్ని అందించే విధంగా ఓపెన్ ఎయిర్ థియేటర్‌ను ఆధునీకరించడం జరుగుతోందన్నారు. త్వరలో పూర్తి స్థాయిలో సాంస్కృతిక ప్రదర్శనలు నిర్వహించే విధంగా అందుబాటులోనికి తీసుకువస్తామన్నారు.

కోరమండల్ పెయింట్స్ సంస్థ సామాజిక బాధ్యతగా ఓపెన్ ఎయిర్ థియేటర్‌లో కుర్చీలు ఏర్పాటు చేయడానికి రూ 9.05 లక్షలను విరాళంగా అందించించి. దీనికి సంబంధించిన చెక్‌ను సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ ఏ.సత్యనారాయణ వీసీ ప్రసాద రెడ్డికి అందజేశారు. విశ్వవిద్యాలయం అభివృద్ధిలో భాగం ఆయ్యే అవకాశం తమకు కల్పించడం పట్ల ఆనందం వ్యక్తం చేశారు. భవిష్యత్తులో సైతం తమ సంపూర్ణ సహకారాన్ని ఏయూకు అందించడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో రెక్టార్ ఆచార్య కె.సమత, థియేటర్ ఆర్ట్స్ విభాగాధిపతి ఆచార్య ఎన్.సత్యనారాయణ, కోరమండల్ పెయింట్స్ ప్రతినిధి ఏ.అలేఖ్య తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏయూ తరపున సత్యనారాయణ, అలేఖ్యలను సత్కరించారు.

# ప్రజా సంక్షేమ పాలనకు మూడేళ్లు - కే కే రాజు



సీతమ్మధార (విజయభాను న్యూస్): వై.యస్ జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరించి మూడేళ్ళు పూర్తయిన సందర్భంగా సోమవారం విశాఖ ఉత్తర నియోజకవర్గ పార్టీ కార్యాలయంలో విశాఖ ఉత్తర నియోజకవర్గ సమన్వయకర్త, రాష్ట్ర నెడ్ క్యాప్ చైర్మన్ కె.కె రాజు ఆధ్వర్యంలో వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ముందుగా దివంగత నేత వైయస్ రాజశేఖరరెడ్డి చిత్ర పటానికి పూలమాలవేసి నివాళులర్పించారు.అలాగే వై.యస్ జగన్మోహన్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఆనంతరం కేక్ కట్ చేసి, స్వీట్స్ పంచి, బాణసంచా పేల్చి సంబరాలు చేసుకున్నారు.

ఈ సందర్భంగా కె.కె రాజు మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరించిన నాటి నుండి ఇప్పటి వరకు ఇచ్చిన హామీల లో 95 శాతం పూర్తి చేయటమే కాకుండా ఇవ్వని హామీలను కూడా ప్రజల ఆకాంక్షకు అనుగుణంగా పథకాలను రూపుదిద్ది సుభిక్ష పాలన అందిస్తున్న వైయస్ జగన్మోహన్ రెడ్డి పాలనపై ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారని అన్నారు.ఈ కార్యక్రమంలో ఫ్లోర్ లీడర్ బాణాల శ్రీనివాసరావు, డిప్యూటీ ఫ్లోర్ లీడర్ అల్లు శంకరరావు,స్టాండింగ్ కమిటీ మెంబర్ శశికళ, కార్పొరేటర్లు కె.అనిల్ కుమార్ రాజు,సాడి పద్మారెడ్డి, ఆళ్ల లీలావతి శ్రీనివాస్ , రెయ్యి వెంకటరమణ, బర్కత్ అలి,కో-ఆప్షన్ సభ్యులు సేనాపతి అప్పారావు,రాష్ట్ర సంయుక్త కార్యదర్శి కిరణ్ రాజు,వార్డు అధ్యక్షులు నీలి రవి,పైడి రమణ,మాజీ కార్పొరేటర్లు బులుసు జగదీశ్,పోతు సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# పరిపాలనా సౌలభ్యం కోసం సంస్కరణలు చేసిన ప్రభుత్వం

తాడేపల్లి : టీడీపీ అధినేత నారా చంద్రబాబు నాయుడుపై ఎంపీ విజయసాయిరెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. విజయసాయిరెడ్డి సోమవారం మీడియాతో మాట్లాడుతూ.. "ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వం మాట తప్పనిది. 70 శాతం సామాజిక న్యాయం చేశాము. పరిపాలనా సౌలభ్యం కోసం సంస్కరణలు చేసిన ప్రభుత్వం మాది. రూ. 1.42 లక్షల కోట్లు లబ్ధిదారులకు అందించాము.

రైతుభరోసా వంటి పథకాలతో రైతులకు ప్రభుత్వం చేరువైంది. మహిళా సాధికారతను ప్రభుత్వం చేసి చూపింది. 50 శాతం పదవులు మహిళలకే ఇచ్చాము.

వైద్య రంగంలో విప్లవాత్మక మార్పులు తీసుకువచ్చాము. విద్యారంగంలో నాడు-నేడు కార్యక్రమంతో స్కూళ్లను అభివృద్ధి చేశాము. చంద్రబాబు తెచ్చిన పథకం చెప్పుకోవటానికి ఒక్కటీ లేదు. మహానాడులో తొడలు కొట్టిస్తున్నాడు. జనంతో బూతులు తిట్టిస్తున్నారు. టీడీపీ అంటే తొడలు, దేహం, పార్టీ. తాగుబోతు అయ్యన్నపాత్రుడు నోటికి వచ్చింది మాట్లాడుతున్నారు. సీబీఎన్ అంటే చంద్రబాబు నాయుడు కాదు, చంద్రం బూతుల నాయుడు. ఇలా బూతులు తిట్టడమేనా చంద్రబాబు నైజమా?. మిగతావారు తిడుతుంటే చంద్రబాబు శునకానందం పొందుతున్నారు. చంద్రబాబు ఏడ్చినా సింపతీ రాదు. చంద్రబాబు తన కొడుకును నమ్మటంలేదు కానీ, దత్తపుత్రుడునే నమ్ముకుంటున్నారు. చంద్రబాబు తనకు



తాను అపరచాణక్యుడు అనుకుంటున్నారు. కానీ, ఆయనను జనం చీదరించుకుంటున్నారని తెలుసుకోవటం లేదు. చంద్రబాబు అధికారంలో ఉంటే ఆయన మనుషులు తప్ప మరెవరూ బాగుపడరు. కానీ, జగన్ పాలనలో అన్ని వర్గాలకూ న్యాయం జరుగుతుంది. 2019లో అందరం ఎలా పని చేశామో 2024లో కూడా అంతకుమించి పని చేసి మళ్ళీ సీఎంగా వైఎస్ జగన్‌నే గెలిపించుకుంటాం" అని తెలిపారు.

# ప్లాస్టిక్ నిర్మూలనకు వ్యాపారులతో పాటు, రైతులు, వినియోగదారులు సహకరించాలి

**- జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎ. మల్లికార్జున**



విశాఖపట్నం (విజయభాను న్యూస్) : ప్లాస్టిక్ నిర్మూలనకు అందరి సహకారం అవసరమని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎ. మల్లికార్జున తెలిపారు. సోమవారం ఆయన జివిఎంసి కమిషనర్ డాక్టర్ జి. లక్ష్మీశతో కలిసి ఎంవిపి కాలనీలోని రైతు బజారు, జ్ఞానాపురం హెూల్సేల్ మార్కెట్, పాత జైలు రోడ్డులో ఉన్న కాయగూరల బజారు తదితర ప్రాంతాలలో పర్యటించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ నగరంలో ఉన్న ప్రతి వ్యాపారస్తులు, వినియోగదారులు, చిన్న చిన్న వ్యాపారాలు చేసుకునే వారు, రైతులు, ప్లాస్టిక్ పై అవగాహన కలిగియుండి ప్లాస్టిక్ నిర్మూలనకు కృషి చేయాలని తెలిపారు. ప్రతి ఒక్కరూ సింగిల్ యూజ్ ప్లాస్టిక్ ను వాడరాదని, పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని జూన్-5వ తేదీ నుండి నగరంలో పూర్తిగా ప్లాస్టిక్ నిషేధించడం జరుగుతుందని, అందుకు అందరూ సహకరించాలని విజ్ఞప్తి చేశారు. జిల్లా కలెక్టర్, జివిఎంసి కమిషనర్ స్వయంగా కలసి ప్లాస్టిక్ వినియోగించరాదని ప్రతి వ్యాపారస్తులు, దుకాణాదారులు, రైతులను, వినియోగదారులను విజ్ఞప్తి చేశారు. అనంతరం జివిఎంసి కమిషనర్ మాట్లాడుతూ ప్లాస్టిక్ వలన మానవాళికి నష్టం జరుగుతుందని, ప్లాస్టిక్ భూమిలో కరగడానికి కనీసం 500 సంవత్సరాలు పడుతుందని, అంటే 10 తరాల వరకు ఆ ప్లాస్టిక్ భూమిలో ఉంటుందని తెలిపారు. అలా ప్లాస్టిక్ ను వినియోగించుకుంటూ పోతే, రేపటి తరాల వారికే కాకుండా పశువులూ, పక్షులూ, జల జీవరాశులకు ప్రాణహాని కలుగుతుందని, భూమిపై మొక్కలు కూడా మొలకెత్తవని తెలిపారు. అందుకు భూమిలో కలిసే వస్త్ర, నార, కాగితపు సంచులను ఉపయోగించాలని, ఇది నా సంకల్పం అనుకోకుండా, ప్రతి ఒక్కరు కలిసికట్టుగా ప్లాస్టిక్ పై యుద్ధం చేద్దామని నిర్ణయించుకొని, స్వచ్ఛందంగా, పూర్తిగా ప్లాస్టిక్ ను విడనాడుదామని తెలిపారు.

మనం తినే ఫలాలు మన భావితరాలవారికి అందించాలని, అందుకు మనవంతు కృషిగా ప్లాస్టిక్ ను పూర్తిగా వదిలివేద్దామని ప్రతి వ్యాపారస్తులకు, రైతులకు, వినియోగదారులకు తెలియజేశారు. ఈ పర్యటనలో ప్రధాన వైద్యాధికారి డాక్టర్ కెఎస్ఎల్ జి శాస్త్రి, జోనల్ కమిషనర్లు శివ ప్రసాద్, మల్లయ్య నాయుడు, ఎఎంఒహెచ్ లు డాక్టర్ కిషోర్, రాజేష్, ఏసీపీ వెంకటేశ్వర రావు, శానిటరీ సూపర్వైజర్, శానిటరీ ఇన్స్పెక్టర్, వార్డు సచివాలయ కార్యదర్శులు, తదితరులు పాల్గొన్నారు.

VIJAYABHANU - Visakhapatnam

Editor : B. Chandra Sekhar, Printed and Published by him on behalf of **VIJAYABHANU PUBLICATIONS .,** Published and Printed at **VIJAYABHANU PRESS,** D.No. 9-3-17, Pithapuram Colony, Visakhapatnam - 530 003.
R.N.I. No. 32157/77. Postal Regd. No. J/VM-RNP/32 ⋆ Phone : 2564353, Fax : 0891-2569004 ⋆ e-mail: vijayabhanudaily@gmail.com